# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :75 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: ఆదివారం 12-05-2024 | పేజీలు:4 వెల: 2.00


## ఏజెన్సీలో పోలీసుల హై అలర్ట్..

వాజేడు, మే 11: నిన్న మావోయిస్టు కరపత్రాలు వెలుపడిన నేపథ్యంలో మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లా వాజేడు మండలంలో పోలీసులు హైఅలర్ట్ ప్రకటించారు. తెలంగాణ-ఛత్తీస్ ఘడ్ సరిహద్దు గ్రామాలైన కృష్ణాపురం, దూలపురం గ్రామ సరిహద్దుల్లో వాజేడు ఎస్సై వెంకటేశ్వర్లు, పేరూరు ఎస్సై రమేష్ ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. అటువైపు వెళ్లే వాహనాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ ప్రయాణికుల బ్యాగులను సైతం తనిఖీ చేస్తున్నారు.మావోయిస్టు కదలికలపై నిఘా పెట్టిన పోలీసులు బలగాలను మోహరింపజేసి మావోయిస్టు ప్రభావిత గ్రామాల్లో గస్తీ తిరుగుతున్నారు. లోక్ సభ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ఏజెన్సీ గ్రామాల్లో కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపడుతున్నట్లు సమాచారం. దీనిలో భాగంగానే ఏజెన్సీ ప్రాంతంలో పోలీసులు రెడ్ అలర్ట్ ప్రకటించి తనిఖీలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీఎఫ్ జవాన్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోరాడే వ్యక్తులే పార్లమెంటుకు వెళ్లాలి: కేటీఆర్



కరీంనగర్: పదేండ్ల నిజం కేసీఆర్ పాలన, పదేండ్ల విషం బీజేపీ పాలన.. 150 రోజుల అబద్ధం రేవంత్ రెడ్డి పాలన మధ్య పోటీ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (కేటీఆర్) అన్నారు. గత పదేండ్లలో బీజేపీ ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఐదేండ్లలో బండి సంజయ్ గల్లీలో, ఢిల్లీలో ఎక్కడైనా కనిపించారా అని ప్రశ్నించారు. కరీంనగర్ అభివృద్ధికి బండి సంజయ్ కేంద్ర నిధులు తీసుకొచ్చారా అని నిలదీశారు. ప్రజల పార్లమెంటులో గళం విప్పిన నాయకుడు వినోద్ కుమార్ అని చెప్పారు. బీఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్‌కు మద్దతుగా హుజూరాబాద్‌లో కేటీఆర్ రోడ్ షో జరిగింది. అమిత్‌షా చెప్పులు మోయడం తప్ప సంజయ్ ఒక్కపనైనా చేశారా అని ఎద్దేవా చేశారు. కేంద్ర నిధులు రాబట్టే సత్తా వినోద్‌కు ఉందని చెప్పారు.కేసీఆర్ పాలన ఎలా ఉంది.. కాంగ్రెస్ పాలన ఎలా ఉందో ప్రజలు గమనించాలన్నారు. ప్రలోభాలకు ప్రజలు లొంగ కూడదు.

ఆరు గ్యారంటీల హామీ నెరవేర్చారా అని ప్రశ్నించారు. రూ.500 బోనస్ ఇస్తామన్న రేవంత్ హామీ ఏమైందని నిలదీశారు. రూ.2 లక్షల రుణమాఫీ అయ్యిందా.. తులం బంగారం వచ్చిందా అని అడిగారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామన్న హామీ ఏమైందన్నారు. అక్కడ ఉన్న సవతి తల్లిపై పోరాటం చేయాలని, అలా పోరాడే వ్యక్తులే పార్లమెంటుకు వెళ్లాలని చెప్పారు.పార్లమెంటులో బీఆర్ఎస్ ఎంపీలు ఉంటేనే తెలంగాణకు రక్ష అని వినోద్ కుమార్ అన్నారు. హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతం కోసం కేంద్రం కుట్రలు చేస్తున్నాయని. మోదీతో కలిసి చంద్రబాబు, రేవంత్‌రెడ్డిలు హైదరాబాద్‌పై కుట్రలు ఆహ్వానిస్తున్నారు. దక్షిణ కాశీ వేములవాడ ఆలయ అభివృద్ధికి మోదీ ఒక్క రూపాయి ఇవ్వండి. తెలంగాణ సమస్యలపై కేంద్రంతో మాట్లాడని ఎంపీ బండి సంజయ్ అవసరమా అని ప్రశ్నించారు. కేసీఆర్ ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేశాయి.

## మతాల, కులాల మధ్య బీజేపీ చిచ్చు పెడుతుంది: సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మతాల మధ్య కులాల మధ్య బీజేపీ చిచ్చు పెడుతుందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజ్యాంగాన్ని మార్చే ప్రాతిపదికన ఈ ఎన్నికలు జరుగుతున్నయని ఆయన తెలిపారు. పటాన్ చెరు కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి బీజేపీపై విమర్శలు గుప్పించారు. కాజీపేట్ కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, ఐటీఐఆర్ ప్రాజెక్టు అన్నిటికీ కేంద్ర ప్రభుత్వం మొండి చేయి చూపించిందన్నారు సీఎం రేవంత్.ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ మెదక్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పటాన్ చెరు ఒక మినీ ఇండియా అని అభివర్ణించారు. ఇక్కడ అన్ని రాష్ట్రాల ప్రజలు ఉంటారన్నారు. పటాన్ చెరు అభివృద్ధి కావాలంటే నీలం మధును గెలిపించాలని కోరారు. ఒక్క పటాన్ చెరు అసెంబ్లీ నియెజకవర్గంలోనే 50 వేలకు పైగా మెజార్టీ ఇవ్వాలని సీఎం ప్రజలను కోరారు.ఇక బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిపై సీఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. ఇప్పటికే ఒక పదవి ఉందని అయినా కూడా ఇంకొకటి అవసరమా అని ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డిపై ఫైర్ అయ్యారు. మందిన ముంచిన సొమ్ముతో ఈ ఎన్నికల్లో వెంకట్రామిరెడ్డి గెలవాలని చూస్తున్నారన్నారు. వందల ఎకరాలు ఆక్రమించుకున్నారని సీఎం తెలిపారు.సుప్రీం కోర్టులో ముదిరాజులకు సంభందించిన అంశం పెండింగ్ లో ఉందన్నారు. ముదిరాజ్ బిడ్డను గెలిపిస్తే



ఆ పని దగ్గరుండి చూసుకుంటారన్నారు సీఎం రేవంత్ రెడ్డి. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రావాలంటే నీలం మధు ఢిల్లీలో ఉండాలని సీఎం పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి జరుగుతుందని స్పష్టం చేశారు. బీజేపీ ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతుందన్నారు సీఎం.పటాన్ చెరు కార్నర్ మీటింగ్‌కు తెలంగాణ వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మా, మంత్రి కొండా సురేఖ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, పటాన్ చెరు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాట శ్రీనివాస్ గౌడ్, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు పాల్గొన్నారు.

## మోదీకి భయం పట్టుకుంది..మంత్రి పొన్నం

కరీంనగర్ :కాంగ్రెస్ కు పెరిగిన ఆదరణను చూసి మోదీ భయపడుతున్నారని.. ఆయన ముఖంలో భయం కనిపిస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఇవాళ కరీంనగర్ డీసీసీ కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియా సమావేశంలో మాట్లాడారు.ఎన్నికల సందర్భంగా బీజేపీ ఏం చేసేందుకైనా సిద్ధంగా ఉంటుందని అనుమానం వ్యక్తం చేశారు. రాజకీయ భవిష్యత్ ఇచ్చిన ఎల్కే అద్వానీకి నమస్కారం చేయలేని మోదీకి.. పీవీ నర్సింహారావు గురించి మాట్లాడే అర్హత లేదని స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.అర్బన్ టెర్రరిజంపై ప్రధాని మోదీ వ్యాఖ్యలు సరికాదని హితవు పలికారు. పదేళ్లు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ రాష్ట్ర విభజన చట్టం హామీలను అమలు చేయలేదని మండిపడ్డారు. ఎన్నికల వేళ ప్రజల మధ్య విద్వేషాలు పెంచేలా మోదీ మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. ప్రధాని మోడీ ఏం మాట్లాడిన ఆయన ముఖంలో భయం కనిపిస్తుందని ఎద్దేవా చేశారు. మోడీ మాటలు ప్రధాన మంత్రి పదవి స్థాయిని దిగజారుస్తున్నాయని అసహనం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే.. హిందువుల సంపద ముస్లింలకు పంచుతారని విద్వేషాలు రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు.ఏ ప్రధాని మాట్లాడనంత నీచంగా, రక్తపాతం సృష్టించే విధంగా మోదీ మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.శివాజీ విగ్రహాలు ఎన్నికలప్పుడే బీజేపీకి గుర్తొస్తాయన్నారు. 400 సీట్లు అడిగి రాజ్యాంగం మార్చాలని చూస్తోన్న బీజేపీపై కేసీఆర్ వైఖరి చెప్పాలన్నారు. కాంగ్రెస్ మాత్రమే దేశంలో విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకుందన్నారు. కాంగ్రెస్ విజయం ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని రక్షించడానికి అవసరమని అన్నారాయన.సిరిసిల్ల



సంక్షోభంలో పడినా టెక్స్ టైల్ జోన్ ను వరంగల్ కు తరలించినా.. అప్పటి ఎంపీ వినోద్ పట్టించుకోవడం లేదని మంత్రి విమర్శించారు. బండి సంజయ్ వివాదాలతో గుర్తింపు పొందారని.. ఆయన ఎంపీగా కరీంనగర్ కు ఏం చేయలేదని చెప్పారు. త ల్లిని చంపి బిడ్డను బతికించారని మోదీ మాట్లాడితే.. పార్లమెంట్ లోనే ఉన్న బండి సంజయ్ ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. తాము తెలంగాణ కోసం ఆనాడు మాపార్టీతోనే కొట్లాడామని గుర్తు చేశారు. కరీంనగర్ లో తామంతా ఐక్యంగా పనిచేసామని మా గెలుపు తథ్యమని మంత్రి పొన్నం అన్నారు.

## ఆఫ్ఘనిస్థాన్‌ను ముంచెత్తిన భారీ వర్షాలు ... 50 మంది మృతి



ఆఫ్ఘనిస్తాన్ : ఆఫ్ఘనిస్థాన్‌ను భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. చాలా కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని మిగులుస్తున్నాయి. గత నెలలో కురిసిన వర్షాల వల్ల 70 మంది మృతి చెందిన సంగతి మరువకముందే తాజాగా ఉత్తర ప్రావిన్స్ బగ్లాన్‌లో కురిసిన భారీ వర్షాలకు 50 మంది మరణించారు. సుమారు 100 మందికి పైగా గాయపడ్డారు. ఆస్తి నష్టం భారీగా సంభవించింది. అకస్మాత్తుగా వచ్చిన వర్షాల కారణంగా పెద్ద ఎత్తున వరదలు సంభవించాయని అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి అబ్దుల్ మతీన్ ఖనీ. మఅతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని చెప్పారు. వరదలతో ఐదు జిల్లాలు ప్రభావితమయ్యాయని.. 150 మందికి పైగా ప్రజలు వరదల్లో చిక్కుకుపోయారని వారిని రక్షించేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఉన్నట్టుండి భారీ వర్షాలు రావడంతో వివిధ జిల్లాల్లోని ఇండ్లు దెబ్బతిన్నాయని, బాగ్లాన్‌లోని ప్రకృతి విపత్తు నిర్వహణ ప్రాంతీయ డైరెక్టర్ ఎదయతుల్లా హమ్దార్ద్ చెప్పారు. రాజధాని కాబూల్‌ను కూడా ఆకస్మిక వరదలు ముంచెత్తాయని ప్రకృతి విపత్తు నిర్వహణ రాష్ట్ర మంత్రిత్వ శాఖ తాలిబాన్ ప్రతినిధి అబ్దుల్లా జనన్ సైక్ తెలిపారు. ప్రస్తుత రెస్క్యూ ఆపరేషన్‌పైనే ప్రధానంగా దృష్టి సారించామని, ప్రాణ నష్టం, ఆస్తి నష్టానికి సంబంధించిన వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని. ఇప్పటి వరకు 50 మంది మృతి చెందినట్లుగా అధికారులు ప్రకటించారు.. ఆ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.

## ఇది సోనియా కాంగ్రెస్ కాదు.. రేవంత్ రెడ్డి కాంగ్రెస్

హైదరాబాద్: సీఎం రేవంత్ రెడ్డి వల్ల తనకు ప్రాణభయం ఉందని మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు (మోత్కుపల్లి నరసింహులు) అన్నారు. వంద రోజుల్లోనే ఆయన నైజం బయటపడిందని. రేవంత్ తీరుతో మాదిగలు 50 ఏండ్లు వెనక్కి పోయారని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల్లో ఏడు స్థానాలు రెడ్డిలకే ఇచ్చారని, బలహీనవర్గాల నేతలు పార్లమెంటుకు పోవద్దని ప్రశ్నించారు. బీసీలకు ఎన్ని టికెట్లు ఇచ్చారని ప్రశ్నించారు. రెడ్డి రాజ్యాన్ని స్థాపించడమే రేవంత్ లక్ష్యంగా పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ మాదిగలకు రెండు టికెట్లు ఇచ్చారు. ఇది సోనియా కాంగ్రెస్ కాదని.. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అని చెప్పారు.రియల్ ఎస్టేట్ బ్రోకర్ రేవంత్ రెడ్డి అని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వందల కోట్లు సంపాదించారని. దేవుళ్లపై ఒట్లు పెట్టిన ఏకైక సీఎం రేవంత్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. దళితబంధు సంగతి ఏమైందని ప్రశ్నించారు. కేసీఆర్ రూ.10 లక్షలు ఇస్తే.. నువ్వు రూ.12 లక్షలు ఇస్తా అన్నవు ఏమైందని నిలదీశారు. దళితబంధు పథకం అద్భుతం.. కేసీఆర్ రూ.30 వేల కోట్లు ఖర్చుపెట్టారని చెప్పారు. దళితబంధును వెంటనే అమలు చేయాలి. ఆరు గ్యారంటీలు ఏమయ్యాయని, ఎందుకు అమలు చేస్తారని ప్రశ్నించారు. తాను మాదిగ జాతికి కాపలాదారుడని చెప్పాడు. మాదిగలు, బలహీనవర్గాల ప్రజలు కాంగ్రెస్ ఓటెయ్యొద్దని ఉంది.కడియం శ్రీహరి కులం ఏంటో తెల్వదని చెప్పారు. శ్రీహరి



నీకు సిగ్గుందా.. కేసీఆర్‌ను మోసం చేసి పోతవా అని ప్రశ్నించారు. ఉపముఖ్యమంత్రి, ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే పదవులు ఇచ్చిన కేసీఆర్.. నీకు ఏం తక్కువ చేశారని నిలదీశారు. నీ బిడ్డకు టికెట్ ఇచ్చినా మోసం చేసి వెళ్లిపోతావా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కడియం శ్రీహరి మాల కాదు, మాదిగ కాదు, వాళ్ల నోటి కాడ ముద్ద లాక్కుంటున్నాడు అని ఆయన మీద విచారణ చేయాలన్న రేవంత్ రెడ్డి ఇప్పుడు ఆయన్ని సంకన ఎక్కించుకున్నాడని.

## ప్రాంతీయ పార్టీలే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాయి..



హైదరాబాద్: కొన్ని ప్రాంతీయ పార్టీలు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్నట్టు బీఎస్ఆర్ అధినేత కేసీఆర్(కేసీఆర్) తెలిపారు. ఎన్డీటీవీతో ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అయితే ప్రాంతీయ పార్టీలకు.. ఎన్డీఏ లేదా ఇండియా కూటమి సపోర్టు ఇచ్చే అవకాశం ఉంటుందని ఆయన అంచనా వేశారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణాలో తమ పార్టీ రెండు అంకెల సీట్లను గెలుస్తుందని కేసీఆర్ అన్నారు. తెలంగాణాలో కాంగ్రెస్ సర్కారు విఫలమైందని, బీజేపీకి గెలిచే అవకాశాలు లేవన్నారు. బీఆర్ఎస్ నామా నాగేశ్వర్‌రావు తరపున ప్రచారం నిర్వహిస్తున్న సమయంలో ఇంటర్వ్యూ కేసీఆర్.. కొత్తగా ఏర్పాటు చేయబోయే కేంద్ర సర్కారులో నాగశ్వర్ రావు కేంద్ర మంత్రి అవకాశాలు ఉన్నాయి.ఎన్డీఏకు లేదా ఇండియా కూటమికి సపోర్టు ఇస్తారా అని అడిగిన ప్రశ్నకు కేసీఆర్ బదులిస్తూ.. ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో ఓ ఆశ్చర్యం జరగబోతున్నట్లు వెల్లడించారు. ఆశ్చర్యాన్ని మీరు నమ్మలేరని, ఈసారి దేశంలో ఓ కొత్త విషయం చోటుచేసుకోనున్నదని, ప్రాంతీయ పార్టీలన్నీ చాలా బలంగా ఉన్నాయని, ఆ పార్టీలన్నీ ఓ శక్తిగా ఆవిర్భ వించనున్నాయని, రీజినల్ పార్టీలు.. ఏన్డీఏకు లేదా ఇండియా కూటమికి ఉండడం లేదు రు ప్రాంతీయ పార్టీల కూటమికి సపోర్టు ఇవ్వాల్సి వస్తోందని కేసీఆర్ పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో రివర్స్ జరగబోతున్నట్లు ఆయన అన్నారు.తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల హామీలను గడిచిన ఆరు నెలలుగా నెరవేర్చలేదని, రేవంత్ రెడ్డి సర్కారు పట్ల రాష్ట్ర ప్రజలు ఆగ్రహంతో ఉన్నట్లు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. కేవలం ఒకే ఒక్క హామీ నెరవేర్చారని, మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించారన్నారు. అది కూడా ఓ జోక్ అయ్యిందని, బస్సుల్లో మహిళలు కొట్టుకుంటున్నారని, ఆటో డ్రైవర్లు నిరసనలు చేపడుతున్నారని పేర్కొన్నారు. అందుకే ప్రజలు ఆగ్రహంతో ఉన్నట్లు చెప్పారు. రైతాంగం కూడా రేవంత్ సర్కారు పట్ల ఆగ్రహంతో ఉన్నట్లు చెప్పారు. రైతులు తమ పాలన సమయంలో ఎంతో కాన్ఫిడెన్స్‌తో ఉన్నారని, ప్రస్తుతం వాళ్లు కూడా ఆగ్రహంగా ఉన్నట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ఆ ప్రభావం కనిపిస్తోంది.తమ ప్రభుత్వం తాగు నీరు, వ్యవసాయ నీరు, నిరంతర విద్యుత్తును అందించిందని, కానీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మోసపూరిత వాగ్దానాలకు ప్రజలు ఆకర్షితులైన కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ చాలా అట్రాక్టివ్ ప్రామిస్‌లు చేసిందని, కాంగ్రెస్ కేసీఆర్ కన్నా ఎక్కువ కాంగ్రెస్ చేస్తుందని ప్రజలు భావించారని, కానీ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందని, ప్రజలను మోసం చేసిందని ఆయన అన్నారు.కొందర్ నేతలు బీఎస్ఆర్‌ను వీడిన నేపథ్యంలో.. కొంత మంది మాత్ర మే పార్టీని వీడారని, అధికారం మారినప్పుడు ఇవన్ని సహజమే అని, ప్రతి పార్టీలోనూ కొన్ని పొద్దుతిరుగుడు పువ్వులుంటాయనీ, అవి సూర్యుడి ఎటు ఉంటే అటే చూస్తాయనీ, అందుకే కొంద రు పార్టీ వీడినట్లు చెప్పారు. తెలంగాణాలో బీజేపీ పార్టీ గోబెల్స్ ప్రచారం చేస్తోందని, వాళ్లకు ఒక్క సీటు కూడా రాదు అని ఆయన అన్నారు. ప్రధానమంత్రి తన ఛరిస్మాను కోల్పోయారని, ప్రజలు దీన్ని గ్రహించారని, రూపాయి విలువ చాలా బలహీనపడిందని, రైతులు కూడా ఆగ్రహంగా ఉన్నట్లు కేసీఆర్ అన్నారు.ఎమ్మెల్సీ కవిత అరెస్టు గురించి అడిగిన ప్రశ్నకు విచారణ.. తమకు న్యాయ వ్యవస్థపై నమ్మకం ఉందని, ఇవాళ కేజ్రీవాల్‌కు బెయిల్ వచ్చిందని, తన కూతురికి కూడా బెయిల్ వచ్చిందని ఆశిస్తున్నట్లు కేసీఆర్ చెప్పారు. ఢిల్లీ లిక్కర్ పాలస్కీ స్కామ్ అనేది అసలు స్కామే కాదు అని, ప్రతి రాష్ట్రానికి లిక్కర్ పాలసీ ఉంటుందని, ఇప్పటి వరకు ఈ కేసులో ఒక్క రూపాయి కూడా రికవరీ చేయలేదని.. కేజ్రీవాల్‌ను, కవితను అరెస్టు చేసి బీజేపీ డ్రామా చేస్తోందని కేసీఆర్ అన్నారు.

### ఓటర్లు చైతన్యం కావాలి

హైదరాబాద్, ఓటర్లలో చైతన్యం రావాలి. ఓటేసేందుకు ముందుకు రావాలి. మనం వేసే ఓటుతోనే ప్రభుత్వాలు ఏర్పడుతాయని గుర్తించాలి. ప్రతి ఎన్నికల్లోనూ నిరాశా నిస్పృహలు కానవస్తున్నాయి. ఓటర్లలో ఇంకా చైతన్యం రావడం లేదు. ముఖ్యంగా ఉద్యోగులు ఇళ్లు వీడడం లేదు. సెలవు ఇచ్చినా ఇంటికే పరిమితం అవుతున్నారు. ఓటు అన్నది ప్రభుత్వాల ఏర్పాటులో కీలకం అన్నది గుర్తించడం లేదు. ఎవరికి వారు తమకెందుకులే అన్న చందంగా ఉండడంతో ఓటింగ్ శాతం తగ్గిపోతోంది. నిజానికి ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఈ పరిస్థితి మారడం

## బీజేపీ ఉన్నంత వరకు పీవోకే పాక్ వశం కాదు...



హైదరాబాద్,పాక్ ఆక్రమిత కాశ్మీర్ భారత్ అధీనంలోనే ఉంటుందని, బీజేపీ ఉన్నంత వరకు పీవోకే పాక్ వశం కాకుండా చూస్తుందని బీజేపీ అగ్రనేత, కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. శనివారం వికారాబాద్‌లో బీజేపీ నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు.సర్జికల్ స్ట్రైక్స్ చేసే దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని కౌంటర్ ఇచ్చారు. సర్జికల్ స్ట్రైక్స్ ద్వారా పాకిస్థాన్‌లోని ఉగ్రవాదులను ఏరి పారేశామని తెలిపారు. కశ్మీర్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగంగానే ఉంటుందని తేల్చి చెప్పారు. సర్జికల్ స్ట్రైక్స్ గురించి సీఎం రేవంత్ రెడ్డి తమాషాగా మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. తెలంగాణ ప్రజలకు కశ్మీర్‌తో పని ఏంటని రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నాడు, కానీ తెలంగాణ ప్రజలు కాశ్మీర్ కోసం ప్రాణ త్యాగానికి కూడా సిద్ధపడతారని ఎమోషనల్ కామెంట్స్ చేశారు. తన వీడియోను మార్ఫింగ్ చేసి రేవంత్ పెద్ద తప్పు చేశారని వ్యాఖ్యానించారు. రిజర్వేషన్లపై తప్పుడు ప్రచారాన్ని చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.దేశంలో ఉగ్రవాదాన్ని పారద్రోలడానికి ప్రధాని మోడీ చేశారని, కాంగ్రెస్ పార్టీ మాత్రం ఉగ్రవాదులను కాపాడుతూ వచ్చిందని ధ్వజమెత్తారు. అయోధ్యలో రామ మందిర నిర్మాణ అంశాన్ని కాంగ్రెస్ 70 ఏళ్లుగా నాన్చూతు వచ్చిందని ఫైర్ అయ్యారు.మోదీ రెండోసారి అధికారంలోకి వచ్చాక కేవలం ఐదేళ్లలో రామ మందిరం నిర్మించామన్నారు. రామ మందిర ప్రాణప్రతిష్టలో కూడా కాంగ్రెస్ నేతలు పాల్గొనలేదని నిప్పులు చెరిగారు. మజ్లిస్ ఓటు బ్యాంక్ కోసం రేవంత్ రెడ్డి భయపడుతున్నారని, బీజేపీ మాత్రం ఓటు బ్యాంక్ కోసం ఎన్నడూ భయపడలేదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏనాడు తెలంగాణ అభివృద్ధికి కృషి చేయలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ మజ్లిస్‌ను రాష్ట్రం నుండి తరిమే శక్తి బీఆర్ఎస్‌కు లేదని.. కేవలం బీజేపీకే కాంగ్రెస్, మజ్లిస్‌ను తరిమే పవర్ ఉందని పేర్కొన్నారు.

సంపాదకీయం


ఆదివారం 12-05-2024

# ప్లాస్టిక్ కాలుష్యం

వాతావరణానికి, పర్యావరణానికి ప్లాస్టిక్ చేస్తున్న హాని ఇంతా కాదు. మానవాళితో పాటు భూమి మీద సమస్త జీవరాశి భవిష్యత్‌ను ఇది సవాల్ చేస్తోంది. అదే సమయంలో మానవాళి నిత్య జీవితంలో అంత ముడిపడిపోయింది కూడా! ప్లాస్టిక్ లేని జీవితాన్ని ఊహించడం అసాధ్యం. అంతేకాదు, దేశాల ఆర్థిక వ్యవస్థలను శాసించే స్థాయి ప్లాస్టిక్ చేరింది. ప్లాస్టిక్ పరిశ్రమల మీద ఆధారపడి పొట్ట పోసుకుంటున్న వారి సంఖ్య ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా పెరుగుతోంది. పెట్రోలియం ఉప ఉత్పత్తియైన దీని నుండి ఉత్పత్తులను పోగుచేసుకునే లాభాల గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ఒట్టావాలో గత వారం ప్లాస్టిక్ వినియోగంపై జరిగిన అంతర్జాతీయ సదస్సు విఫలమవ్వడానికి అన్ని కారణాలే! 192 దేశాలకు చెందిన ప్రతినిధులు వారం రోజుల పాటు సమావేశమై సుదీర్ఘంగా జరిపిన చర్చల్లో ప్లాస్టిక్ నిషేధం గురించి కాదు కదా, వస్తువులపై పరిమితంగా ఆంక్షలు విధించే విషయంలోనూ ఏకాభిప్రాయం కుదరలేదు. చివరిరోజు సమావేశాన్ని అర్ధరాత్రి వరకు పొడిగించిన ఫలితం శూన్యం. ప్లాస్టిక్ మానవాళికి ప్రమాదకరంగా మారుతుందని, భూ తాపం పెరగడానికి ప్లాస్టిక్ కూడా కారణమవుతుందని, అత్యధిక దేశాలు ఏకాభిప్రాయానికి రావడమే ఈ సమావేశంలో లభించిన కొంత ఊరట! దీనినే చర్చల్లో స్వల్పంగా ఐక్యరాజ్యసమితి చెబుతోంది. ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించడం, దాని వినియోగాన్ని పూర్తి స్థాయిలో నిలిపివేయడానికి కాల వ్యవధిని నిర్ణయించడం లక్ష్యాలుగా 2022లో ఈ చర్చల ప్రక్రియ నిర్ణయించబడుతుంది. ఆ పరంపరలో నాల్గవ విడత చర్చలు ఒట్టావాలో జరిగాయి. ఈ ఏడాది చివరికల్లా ఈ మేరకు ఒక ఒప్పందానికి ప్రపంచ దేశాలు రావాల్సి ఉంది. ధనిక దేశాలు, పెట్రోలియం ఉత్పత్తి చేసే దేశాలు వాతావరణ చర్చల తరహాలోనే ప్లాస్టిక్ చర్చల్లోనూ పురోగమిస్తున్నాయి. పూర్తి స్థాయిలో వినియోగాన్ని నిలిపివేసే సంగతి అటుంచితే, ఉత్పత్తులపై స్వల్ప స్థాయిలో సైతం పరిమితులు విధించాలన్న ప్రతిపాదనలను ఆ దేశాలు తిరస్కరించాయి. ఈ తరహా చర్చల్లో చక్రం తిప్పే సంస్థలదీ ఇదే వైఖరి! దీనితో ఎన్ని రోజులు కొనసాగినా చర్చల్లో లేని స్థితి. ప్లాస్టిక్ వ్యర్థాలు, నిర్వహణ, పారదర్శకత, ట్రా, పర్యవేక్షణ, లేబిలింగ్, నాన్ ప్లాస్టిక్ ప్రత్యామ్నాయాలు, పాలిమర్లు, వాటి వ్యాపారం, ప్రమాదకరం కానీ ఆధునిక ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ, సముద్రంపై పర్యావరణ ప్లాస్టిక్ ప్రభావం వాటి గురించి చర్చించడానికి కూడా ధనిక, పెట్రోలియం ఉత్పత్తి దేశాలు ఒట్టావా సదస్సులో సిద్ధపడలేదు. దీనితో నూరు ముద్రణ శాతం విఫల అన్న సదస్సు నుండి బయట పడటానికి హడావిడిగా ఇరాక్ చేసిన ఒక ప్రతిపాదనను సభ్యదేశాలు ఆమోదించాయి. ఈ ప్రతిపాదన ప్రకారం సమావేశం ఒక నిపుణుల కమిటీని నియమిస్తుంది. ఆ నిపుణుల కమిటీ ప్లాస్టిక్ ఉత్పత్తుల్లో ఆందోళన కలిగించే రసాయనాలను గుర్తించడంతో పాటు, పునర్వినియోగానికి వీలయ్యే ఉత్పత్తుల ప్రమాణాలను నిర్ధారిస్తూ నివేదికను తయారు చేస్తుందని పేర్కొన్నారు. బ్రెజిల్ కూడా ఇదే విధమైన కమిటీని ప్రతిపాదించింది. ఈ తరహా కమిటీలు కంటితుడుపు చర్యలు తప్ప మరొకటి కాదు. ఈ సమావేశంలో భారతదేశం ప్రాథమిక ప్లాస్టిక్ పాలిమర్లు, వర్జిన్ ప్లాస్టిక్‌లపై విధించే నిషేధం, నియంత్రణలను వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటించారు. రసాయనాలకు సంబంధించిన నిబంధనలు శాస్త్రబద్ధంగా, పారదర్శకంగా ఉండాలని వాదించింది. మన 2019 నాటి నాటికి 40 లక్షల మందికి ప్లాస్టిక్ పరిశ్రమ ప్రత్యక్షంగా ఉపాధి కల్పిస్తోంది. 2023 సంవత్సరాంతానికి ఈ సంఖ్య రెట్టింపై అంచనా! పరోక్షంగా కోట్లాదిమంది ఉన్నారు. వీరందరికి ప్రత్యామ్నాయం చూపాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. స్థిరమైన, సమర్ధవంతమైన ప్లాస్టిక్ ఉత్పత్తులను తయారు చేయడం, సరైన రీసైక్లింగ్ విధానాలను అమలు చేయడం ద్వారా పర్యావరణాన్ని కాపాడటం తక్షణం ప్రభుత్వాలు చేయాల్సిన కర్తవ్యాలు. ఈ పనులు చేస్తూనే ప్లాస్టిక్ భూతాన్ని సమూలంగా నిర్మూలించడానికి అవసరమైన పరిశోధనలు సాగించాలి.

# వెనుకబడిన వర్గాలు ఇక వెనకేనా?

న్యూఢిల్లీ,భారత రాజ్యాంగంలో వెనుకబడిన వర్గాలను నిర్వచించకపోవడం వలన వెనుకబడిన వ్యక్తుల పదానికి నిర్దిష్టమైన నిర్వచనం లభించడం లేదు. కనీసం రాజ్యాంగ రచయితలైనా లేదా సామాజికవేత్తలైనా వెనుకబాటుతనాన్ని నిర్వహించకపోవడం శోచనీయాంశం. 1956లో ప్రచురించబడిన వెనుకబడిన వర్గాల నివేదిక ఎస్‌సిలు, ఎస్‌టిలు, బిసిలను కలిపి వెనుకబడిన వర్గంగా చేర్చబడింది. సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి కోకా సుబ్బారావు నిర్వచించిన దాని ప్రకారం వెనుకబడిన వర్గం అంటే కులం, మతం, జాతి, భాష, వృత్తి తదితర ప్రాతిపదికలపై నిర్ధారించదగిన, గుర్తించదగిన వ్యక్తులు సమూహమై సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక, రాజకీయ అంశాలలో వెనుకబాటు లక్షణాలతో వెనుకబడిన వర్గం. తక్కువ అక్షరాస్యత, విద్యలేమి, పేదరికం, శ్రామిక దోపిడీ, అంటరానితనం వంటి లక్షణాలతో కూడిన సాంఘిక సమూహాలు, వర్గాలు లేదా కులాల వెనుకబడిన వర్గాలు. సాంఘికంగా, విద్యాపరంగా వెనుకబడిన, ఆర్థికంగా, రాజకీయంగా వర్గమైన కూలీలు, తెగలుకలిసి ఏర్పడిన సామాజిక వర్గమే వెనుకబడిన వర్గం. ఆర్టికల్ 15(4)- సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గం గురించి చెప్పింది. ఆర్టికల్ 16(4)- వెనుకబాటు వర్గం గురించి చెప్పి సేవా రంగాలలో వారికి సరైన ఆధారం లేదని చెప్పింది. ఆర్టికల్ 45- ఉచిత నిర్బంధ విద్య గురించి చెప్పింది. ఆర్టికల్ 46- ఎస్‌సిలు, ఎస్‌టిలు అంతర్భాగంగా బలహీన వర్గాల అందరినీ కలుపుకొని వెనుకబడిన వర్గాలు అవుతారని చెప్పింది. ఆర్టికల్ 340- ప్రతి రాష్ట్రం ఆ రాష్ట్రంలో వెనుకబడిన వర్గాల స్థితిగతులను పరిశీలించి వారి అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని చెప్పింది. కానీ ఎస్సి, ఎస్‌టిల విషయానికి వచ్చేసరికి రాజ్యాంగం వారికి రాజ్యాంగ రక్షణ కల్పించింది. కానీ అదే బిసిల విషయానికి వస్తే రాజ్యాంగం లేదు, నిర్దిష్టమైన నిర్వచనం లేదు. భారత దేశాన్ని బ్రిటిష్ వారు పరిపాలిస్తున్న సమయంలో కొన్ని కులాలకు రిజర్వేషన్లు ఉండేవి. కాలక్రమేణా 1882- 91 ప్రాంతంలో కొల్హాపూర్ సంస్థానాధిషుడైన ఛత్రపతి సాహు మహారాజ్ సాంఘికంగా వెనుకబడిన జాతుల ప్రజలకు మొదటిసారి రిజర్వేషన్ కల్పించాడు. 1918లో మైసూరు రాజు కృష్ణరాజ వడియార్ నల్వాడి సాంఘికంగా అణగారిన వర్గాల వారికి రిజర్వేషన్లు కల్పించాడు. కానీ దీనికి నిరసనగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య తన పదవికి రాజీనామా చేశాడు. ఆ తర్వాత 1921లో ప్రథమ న్యాయస్థానం ప్రభుత్వం మొదటి కమ్యూనల్ గవర్నమెంట్ ఆర్డర్ (నెంబర్ 613)ని ఆమోదించినందున భారత దేశ శాసన చరిత్రలో రిజర్వేషన్లను చట్టబద్ధం చేసిన మొట్టమొదటి ఎన్నికైన ప్రభుత్వం చరిత్రలో నిలిచింది. ఈ విధానం అప్పటి నుండి దేశ వ్యాప్తంగా ప్రామాణికతను సంతరించుకుంది. ఆనాటి కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్- 340 తరువాత తేదీ 30 జనవరి 1953లో కాకా కాలేల్కర్ ఆధ్వర్యంలో వెనుకబడిన వర్గాల సామాజిక, ఆర్థిక స్థితిగతులను పరిశీలించేందుకు కమిషన్ వేసింది. ఇక్కడ వెనుకబడిన వ్యక్తులు అంటే ముఖ్యంగా బిసిల స్థితిగతులపై పరిశీలన. ఈ కమీషన్ 30 మార్చి 1955న వెనుకబాటుతనాన్ని నిర్ణయించేందుకు ప్రమాణాల నిర్దేశిత నివేదిక సమర్పించబడింది. ఈ నివేదిక ప్రకారం హిందూ మతంలోని సాంప్రదాయక నిచ్చెన మెట్ల కులాల అమరికలో సాంఘికంగా అట్టడుగు స్థానంలో ఉంది. ఒక కుల సముదాయంలో అంతర్భాగంగా లేదా ఆ కులంలో అభివృద్ధికి ఆమడ దూరంగా ఉండటం. ప్రభుత్వ సేవల్లో లేకపోవడం. ఈ కొలమాన అంశాల పరంగా కాకా కాలేల్కర్ కమీషన్ 2399 సముదాయ సమూహాలను విద్యాపరంగా, సాంఘికంగా వెనుకబడినవిగా ప్రకటించింది. వీటిలో 913 సముదాయాల జనాభా 11.5 కోట్లుగా గుర్తించబడింది. ఎస్‌సి, ఎస్‌టిల జాబితాలు తిరిగి ప్రకటించబడ్డాయి. అప్పటి దేశ జనాభా సుమారు 39,85,77,992. మిగిలిన 1486 సముదాయాల జనాభా తీసుకోబడలేదు. అంటే వారి జనాభా ఇంకెంత ఉంటుందో ఊహించుకోవచ్చు. నాటి నుండి నేటి వరకు బిసిల జనాభా 50 శాతం పైమాటే. కమీషన్ చేసిన కొన్నింటిని పరిశీలించారు 191 జనాభా లెక్కలను ఆధారంగా చేసుకుని వారి జనాభా లెక్కలు తయారు చేయాలి. కానీ ఇంతవరకు కులగణన చేయకపోవడం బిసిల దౌర్భాగ్యం. బిసిలపై పాలకులకు ఉన్న కుటిలనీతికి నిదర్శనం. సిక్కు, క్రిస్టియన్, ముస్లింలలోని కొన్ని సమూహాలను ఒబిసి వర్గంగా గుర్తించాలి. రాజ్యాంగపరంగా నియంత్రణ రక్షణను కల్పించే పరిపాలన వ్యవస్థ మొత్తం కులతత్వంతో (ఆధిపత్యంతో) నిండిపోయింది. కనుక ఈ పరిస్థితి వెంటనే చక్కదిద్దకపోతే దేశంలో కులవర్గాలు చెలరేగి జాతీయ సమైక్యతకు పెను విఘాతం కలుగుతుందని చెప్పింది. ఒబిసి విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇవ్వాలి. వృత్తి విద్య కళాశాలలో 70% సీట్లు కేటాయించాలి. ప్రభుత్వ ఆధ్వర్యంలోని స్థానిక తరగతి సర్వీసుల్లో క్లాస్-1 ఉద్యోగాల్లో 25%, రెండో ఉద్యోగాల్లో 33.33%, మూడవ, నాలుగవ




ఉద్యోగాల్లో 40% ఒబిసిలకు కేటాయించాలి. వీటికి ఎస్‌సి, ఎస్‌టి రిజర్వేషన్లు చేర్చబడవు. అన్ని రిజర్వేషన్లు 49% దాటకూడదని కోరింది. గమనించాల్సిన విషయం కాకా కాలేల్కర్ కమిషన్ నివేదికను కేంద్రం తోసిపుచ్చింది. ఈ నివేదికపై విద్యాధికా సంపన్న ఉన్నత సామాజిక వర్గాల వారు చాలా విమర్శలు చేశారు. సబ్బండ శ్రామిక వృత్తులు చేసే నిమ్నజాతి ప్రజలు మస్తు సమాజ ప్రగతి రథాన్ని నడిపిస్తున్నారు. ఈ ప్రజల బాగుకోసం రాజ్యాంగ రూపశిల్పులు సానుకూల వివక్ష (రిజర్వేషన్)ను పొందుపరిచారు. 70 సంవత్సరాల రిజర్వేషన్ చరిత్రలో అణగారినవర్గాల బతుకులు పూరి గుడిసెల్ల పూటగడవని స్థితిలోనే కొనసాగుతున్నాయి. 2015 బీహార్ ఎన్నికల సందర్భంగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం చీఫ్ మోహన్ భగవత్ రిజర్వేషన్ విధానంపై సామాజిక సమీక్ష జరగాలని అన్నారు. దాని పరమార్థం ఏమిటో నేటికీ అంతుచిక్కడం లేదు. ఎందుకంటే ఈ మధ్యకాలంలో అంటే 2024 పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలు, అధికార పార్టీ వారు రిజర్వేషన్లు రద్దు చేస్తారు అని ఆరోపించడం జరిగింది. ప్రతిగా మోహన్ భగవత్ మళ్లీ రిజర్వేషన్ రద్దు అనేది జరగదు అని సెలవిచ్చారు. స్సి, ఎస్‌టిలకు జనాభా దామాషా ప్రకారం విద్యా, ఉద్యోగాలతో పాటు చట్టసభలలో సైతం రిజర్వేషన్ విధానం అమలవుతుంది. కానీ ఇప్పుడు వారి జనాభా కూడా పెరిగింది వారి రిజర్వేషన్లను కూడా సరిచేయాల్సి ఉంది. రిజర్వేషన్లు 50% దాటకూడదని సుప్రీం కోర్టు గీతగీసింది. కానీ గతంలో విపి సింగ్ ప్రభుత్వం, పివి నరసింహారావు ప్రభుత్వాలు అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్లు కల్పించడానికి ప్రయత్నించి విఫలమైనవి. 2019లో బిజెపి ప్రభుత్వం మాత్రం 103వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆర్టికల్ 15(6), ఆర్టికల్ 16(6)లను సవరించి అగ్రవర్ణ పేదలకు (ఎకనామికల్లీ వీకర్ సెక్షన్స్- ఇడబ్ల్యూఎస్) 10% రిజర్వేషన్లు కల్పించారు. 103వ రాజ్యాంగ సవరణ మొత్తం రిజర్వేషన్లను 59.50 శాతం నెట్టింది. బిసిలకు కూడా రాజ్యాంగ సవరణ చేసి 50% రిజర్వేషన్ కల్పించడానికి సముచితంగా ఉండేది. బిసిల విషయంలో క్రిమిలేయర్ పేరుతో కాస్త అభివృద్ధి చెందిన ఎనిమిది లక్షల పైబడి ఆదాయం కలిగిన బిసి లందరికీ ఆ కొద్దిపాటి రిజర్వేషన్లు కూడా అందడం లేదు. ముఖ్య విషయం అగ్రవర్ణ పేదలకు ఇచ్చే ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్ ఆదాయ పరిమితి కూడా ఎనిమిది లక్షలు మాత్రమే. క్రిమి లేయర్ అనేది బిసిల మధ్య అనైక్యతకు కారణం ఎందుకంటే క్రిమిలేయర్‌లో ఉన్న బిసిలకు ఎలాంటి రిజర్వేషన్లు వర్తించవు. నాన్ క్రిమిలేయర్‌లో ఉన్న బిసిలకు మాత్రమే రిజర్వేషన్ వర్తిస్తుంది. భారత రాజ్యాంగం ప్రభుత్వాలు సంక్షేమ రాజ్యం ఏర్పడేటట్లు చూడాలని నిర్దేశిస్తుంది. అందరికీ సమాన అవకాశాలు కల్పించి ఆర్థిక, న్యాయం సామాజిక అందించాలని చెప్పింది. దేశంలో జాతీయ ప్రాముఖ్యత గల ప్రభుత్వ విద్యాసంస్థలలో, కొన్ని జాతీయ ప్రాముఖ్యమున్న సంస్థలలో నేటికీ వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు నోచుకోలేకపోతున్నాయి. కానీ జరుగుతున్న పరిణామక్రమాన్ని పరిశీలించిన తరువాత ఆర్థిక అంతరాలే కాదు సామాజికత కూడా రోజురోజుకు పెరిగిపోయింది. కారణం కొందరు ఉన్నత సామాజిక వర్గాలకు చెందినవారు మేము ఉన్నతులమని వెనుక వారు తక్కువవారని. ఫలితంగా ప్రజల మధ్యలో శత్రుభావం పెరిగి అశాంతిరాజుకునే అవకాశం ఉంది. ఇది దేశ సమగ్రతను ప్రమాదంలోకి నెట్టుతుంది. ప్రభుత్వం వర్గాల వారికి విద్య, ఉపాధిలో వారి జనాభా దామాషా ప్రకారం సరైన ప్రాతిపదికన కల్పించి ఆర్థికంగా వీరిని ప్రోత్సహిస్తూ సంపద కొందరి చేతుల్లో పోగుపడకుండా అందరికీ అందేలా చూడాలని రాజ్యాంగంలో 38, 39 అధికరణలు జరుగుతున్నాయి. ఆర్థికంగా బలపడిన నాడే ఈ వర్గాలు తమ వెనుకబాటుతనాన్ని దూరం చేసుకోగలుగుతున్నాయి. ఆర్థికంగా కింది వరుసలోనున్న వెనుకబడిన వర్గాలవారు కావాలంటే వారితోబాటు పోవాలంటే ప్రభుత్వాలు వారి కోసం నిర్మాణాత్మకమైన చర్యలు చేపట్టాలి. వారి ఆశయాలను నెరవేర్చుకునే అవకాశం కల్పించాలి. అధిక సంఖ్యాకులైన బడుగు బలహీన వర్గాలు బాగుపడిన నాడే దేశం బాగుపడుతుంది.

# సచివాలయంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి మృతి

హైదరాబాద్,తెలంగాణ సెక్రటేరియట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి రాహుల్ అనుమానాస్పద మరణం నేపథ్యంలో మిగతా ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో సీఎస్ శాంతి కుమారిని కలిసి న్యాయం చేయాలని సెక్రటేరియట్ ఉద్యోగులు కోరారు. ఈ నేపథ్యంలో స్పందించిన సీఎస్ విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని చెప్పారు. అయితే అసలు రాహుల్ ఎలా మృతి చెందాడని తెలియాల్సిఉంది. మే 7ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, రిటైర్డ్ ఐఏఎస్ రాణి కుమిదిని పేషీలో ఉన్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగి రాహుల్ మధ్యాహ్నం 12 గంటలకు అకస్మాత్తుగా కింద పడిపోయాడు. వెంటనే గమనించిన తోటి సిబ్బంది అంబులెన్స్‌కు ఫోన్ చేసి ఆయనను సోమాజిగూడ యశోద ఆస్పత్రికి తరలించారు. ఆ క్రమంలోనే డబ్బులు ఎక్కువ అవుతాయనే ఉద్దేశంతో రాహుల్‌ని నిమ్స్(నితిపబ) ఆస్పత్రికి తీసుకువెళ్లి చికిత్స అందించారు. దీంతో రాహుల్(33)కు గుండె శస్త్ర చికిత్స ఆపరేషన్‌తోపాటు డయాలసిస్ చేయగా ఆపరేషన్ సక్సెస్ అయినప్పటికీ 48 గంటల అబ్జర్వేషన్ తర్వాత గత రాత్రి 9 గంటలకు మరణించారు. ఈ నేపథ్యంలో రాణి కుమిదిని రాహుల్‌ను సీరియస్‌గా మందలించారనే ఆరోపణల నేపథ్యంలో ఈ ఘటన జరిగిందని తోటి ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. ఆయన మృతి నేపథ్యంలో అతని కుటుంబానికి న్యాయం చేయాలని తోటి సిబ్బంది సీఎస్‌ను కోరారు. హైదరాబాద్ పురాణ పుల్‌కు చెందిన రాహుల్ గత 11 ఏళ్లుగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు.

# నిరసనలు చెబుతున్నదేమిటి ?

ఇజ్రాయిల్ యుద్ధోన్మాదాన్ని, దానికి అమెరికా ఆర్థిక, సైనిక అండదండలను వ్యతిరేకిస్తూ అమెరికా విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులు నిరసనలతో హోరెత్తిస్తున్నారు. పెద్ద ఇంత ఎత్తున్న విద్యార్థుల నిరసనలు తెలియజేయడానికి కారణాలేమై వుంటాయని అక్కడి అధికార యంత్రాంగం ఇప్పుడు సమాధానాల కోసం అన్వేషిస్తోంది. ఈ నేపథ్యంలో వర్సిటీల్లో విద్యార్థుల నిరసనగ్రహాలకు ఆజ్యం పోస్తున్న అంశాలేమిటి? అసలు అమెరికా ఉద్యమ వారసత్వంలో అవి ఎలా భాగమవుతున్నాయనే పబ్లిక్ పిట్స్‌బర్గ్‌లోని కార్నెగీ మెల్లన్ విశ్వవిద్యాలయంలో 'ఆంగ్లం, మాధ్యమాల అధ్యయనం' విభాగ ప్రొఫెసర్ కాథీ న్యూమాన్ పరిశోధన. టైమ్స్ ప్రతినిధి రుద్రనీల్ ఘోష్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూ లో ఆయన పంచుకున్న అంశాలు కుప్లంగా..

**యూనివర్శిటీలలో పాలస్తీనాకు అమెరికా అనుకూలంగా ఆకస్మిక నిరసనల విస్ఫోటనం గురించి ఆలోచిస్తున్నదేమిటి ?**

ఇది అకస్మాత్తుగా ప్రకటించారు. అక్టోబర్ 7న జరిగిన దాడికి ప్రతిగా ఇరాయిజ్‌ల్ సాగిస్తున్న మారణకాండను వ్యతిరేకిస్తూ విద్యార్థులు తమ గళం వినిపిస్తూనే ఉన్నారు. అక్టోబరు 7న జరిగిన దాడికి ఇజ్రాయిల్ ప్రతిస్పందనపై వారి విమర్శలు, వ్యాఖ్యలతో అక్టోబరు 8నుండి స్వరం వినిపిస్తూనే వస్తున్నారు. కొలంబియా విశ్వవిద్యాలయం న్యూయార్క్‌లోని పోలీసులను పిలిచిన తర్వాత అక్కడి విద్యార్థులపై జరిగిన దాడులతో నిరసన శిబిరాల ఏర్పాటు వ్యూహం దేశవ్యాప్తంగా విస్తరించిందని నేను భావిస్తున్నాను. గాజాలో ఇజ్రాయెల్ సైనిక వ్యూహాన్ని విమర్శించడం, అలాగే ఈ తరహాలో నిరసనలు చేయడం ఇతర విద్యార్థులకు సంఘీభావాన్ని ప్రదర్శించడం ప్రధానంగా మారింది.

**బయటి ఆందోళనకారుల వర్శిటీల్లో విద్యార్థులను ప్రేరేపిస్తున్నారనే కథనాలను ఎలా చూడాలి ?**

ఇక్కడ లేవదీస్తున్న అనేక ప్రశ్నల్లో ఇదొకటి. అసలు యూనివర్శిటీ కమ్యూనిటీ అంటే ఏమిటి? ఆ కమ్యూనిటీలో ఎవరుంటారు? వర్సిటీల్లో నిరసనలను నేను ప్రత్యక్షంగా చూస్తున్నాను. నిరసనల్లో పాల్గొనే విద్యార్థులపై విదేశీ ప్రభావాలున్నాయని నేను భావించడం లేదు. విద్యార్థులు తమ కళాశాలల్లో తత్వశాస్త్ర తరగతులు, పొలిటికల్ సైన్స్ తరగతులు, యుద్ధం మరియు హింస వంటి అంశాలు తరగది గదుల్లో నేర్చుకున్న పాఠాల సారాంశాన్నే విద్యార్థులు నిరసనగా మలిచినట్లు నాకు అనిపిస్తోంది. వాస్తవానికి విశ్వవిద్యాలయాల యాజమాన్యాల విద్యార్థులను బయటకు నెట్టేస్తుండటం ఇక్కడి వైచిత్రి. విద్యార్థులను బహిష్కరించడం..రిజిస్టర్ల నుంచి పేర్లను తొలగించడం, క్రమ శిక్షణ చర్యల్లో భాగంగా తగ్గించడం జరుగుతోంది. కాబట్టి ఎవరు విశ్వవిద్యాలయానికి చెందుతారు? అనే ప్రశ్నకు విద్యార్థుల నిరసనలు లేవనెత్తుతున్నాయి. సంవత్సరానికి 70,000 డాలర్లు చెల్లించిన ఒక యువకుడు ఆ విశ్వవిద్యాలయం కమ్యూనిటీకి చెందుతాడని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను. కొంతమంది నిరసనకారులు యూదులకు వ్యతిరేకంగా మాట్లాడగలిగే వాక్చాతుర్యాన్ని కలిగి ఉన్నారనే వాదనలు గురించి చెబుతారా !ఎవరైనా యూదు వ్యతిరేక చర్యలు తీసుకున్నా నేను ఖండిస్తాను. నేను మూడు ఆరోపణలు విన్నాను. యూదులకు, ఇజ్రాయిల్ విద్యార్థులకు వ్యతిరేకంగా విద్వేష ప్రసంగాలు, వేధింపులు ఈ నిరసనలు, ఆందోళనల్లో వున్నాయనేది అందులో మొదటి ఆరోపణ. యూదు నిరసనకారులు, ముస్లింలు, అరబ్బులు పట్ల అలాగే నిరసనకారుల శరీరాన్ని విమర్శిస్తూ ద్వేషపూరిత ప్రసంగాలు, వేధింపులు ప్రతికూల నిరసనల్లో వున్నాయనేది రెండో ఆరోపణ. సాయుధ పోలీసులు హింసాత్మక వాతావరణాన్ని సృష్టిస్తూ, విద్యార్థులు చదువుకునేందుకు ఏమాత్రమూ భద్రత లేని వాతావరణాన్ని సష్టించారన్నది మూడో ఆరోపణ. ఈ ఆరోపణలన్నింటికి మద్దతునిచ్చేలా పోలీసు చర్యలు, నినాదాలు, కొంతమంది వ్యవహార శైలి, సంకేతాలను నేను ప్రత్యక్షంగా చూశాను. కానీ ఇక్కడ చాలామంది నిరసనకారుల లక్ష్యం యూదు వ్యతిరేకత లేదా ఇజ్రాయెల్ నిర్మూలన అని అనుకోవడం లేదు.

**ఈ నిరసనలు అమెరికా విద్యారంగంలో పాతుకు పోయిన వామపక్ష ప్రేరణలచే నడపబడుతున్నాయనే భావించవచ్చునా ?**

ఈ భావనకు ఎప్పుడో చాలా కాలం క్రితమే కాలం చెల్లిపోయింది. విద్యార్థులు ఏం డిమాండ్ చేస్తున్నారు, వారు చదువుకునే విద్యా సంస్థల్లోనే ఈ డిమాండ్లు వారెందుకు చేస్తున్నారనేది సరైన ప్రశ్న. వియత్నాంలో ఉన్నట్లుగా సైనిక ముసాయిదా లేదు. కానీ ఇప్పుడు అక్కడ ఏమి ఉందో నేను మీకు చెప్తాను: కుంగదీస్తున్న విద్యార్థి రుణం వుంది. ఇజ్రాయెల్‌కు 26 బిలియన్ డాలర్లు పంపుతూ అమెరికన్ కాంగ్రెస్ ఇటీవలే ఒక బిల్లును ఆమోదించింది. ఆ మొత్తం డబ్బుతో విద్యార్థుల రుణంలో అంచనా తుడిచిపెట్టవచ్చు. వియత్నాంలో లాగా విద్యార్థులు భౌతికంగా రూపొందించబడ్డారు, కానీ వారి ఆర్థిక భవితవ్యాలు రూపొందించబడ్డాయి. ఈ యుద్ధానికి మద్దతుగా అమెరికా అపారమైన మొత్తంలో డబ్బును ఖర్చు చేస్తోంది. ఇజ్రాయిల్‌కు అమెరికా ఈ సహాయాన్ని అందించకపోతే, ఇజ్రాయెల్ ఇప్పుడు చేస్తున్న తరహాలో ఈ సైనిక కార్యకలాపాలను నిర్వహించలేదు. అక్టోబరు 7 నుండి కూడా ఇజ్రాయిల్ చర్యలను, అలాగే వాటిని అమెరికా సమర్థించడాన్ని లేదా ప్రోత్సహించడాన్ని తీవ్రంగా విమర్శిస్తున్న ప్రాంతాల నుండే విద్యార్థుల డిమాండ్లు వస్తున్నాయి.

**ఈ నిరసనలు అమెరికా అధ్యక్ష ఎన్నికలను ప్రభావితం చేస్తారని మీరు అనుకుంటున్నారా ?**

అధ్యక్ష ఎన్నికల ! అమెరికా రాజకీయాల గురించి అస్సలు నాకు పట్టని విషయాల్లో ఒకటి, తదుపరి అధ్యక్షుడు ఎవరు కాబోతున్నారనేది. సాధారణంగా అధ్యక్ష ఎన్నికలకు దాదాపు రెండు సంవత్సరాల ముందు నుండే ఈ ఊహాగానాలు ప్రారంభమవు తాయి. ఇది అస్సలు భరించలేని విషయం.

# విశ్వసనీయతకు మీ బిడ్డ నిదర్శనం



మంగళగిరి,సాధ్యంకాని హామీలతో టీడీపీ అధినేత చంద్రబాబు మేనిఫెస్టో ఇచ్చారు. కానీ, మేం 99 శాతం హామీలు అమలు చేసి మేనిఫెస్టోకు ఒక విశ్వసనీయత తీసుకొచ్చాం. ఇప్పుడు కూడా మేనిఫెస్టో ఆధారంగానే ఎన్నికల్లో ఓటేయమని అడుగుతున్నాం అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మంగళగిరిలో శుక్రవారం ఉదయం వైఎస్సార్‌సీపీ నిర్వహించిన ఎన్నికల ప్రచార భేరీలో ఆయన ప్రసంగించారు. 'మంగళగిరి సిద్ధమేనా? దేవుడి దయతో వాతావరణం కాస్త చల్లగా ఉంది. మీ చిక్కటి చిరునవ్వుల నడుమ, ఇందరి ప్రేమానురాగాలు, ఇందరి ఆప్యాయతలు, ఇందరి ఆప్యాయతల నడుమ మీ అందరికి కూడా.. నా ప్రతి అక్కకూ, నా ప్రతి చెల్లెమ్మకి, నా ప్రతి అవ్వకు, నా ప్రతి తాతకు, నా ప్రతి సోదరుడికి, నా ప్రతి స్నేహితునికీ .. మీ బిడ్డ మీ జగన్ రెండు చేతులు జోడించి, హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. జరగబోయే ఎన్నికలు.. కేవలం మూడు రోజుల్లో కురుక్షేత్ర మహాసంగ్రామం జరగనుంది. జరగబోయే ఈ ఎన్నికలు కేవలం ఎమ్మెల్యేలను, ఎంపీలను ఎన్నుకునేందుకు మాత్రమే జరుగుతున్న ఎన్నికలు కావు. ఈ జరగబోయే ఎన్నికలు రాబోయే ఐదేళ్ల మీ ఇంటింటి అభివృద్ధిని, పథకాల కొనసాగింపును నిర్ణయించబోయే ఎన్నికలు ఈ ఎన్నికలు. జగన్‌కు ఓటు వేస్తే పథకాలన్నీ కొనసాగింపు. మళ్లీ ఇంటింటి అభివృద్ధి. అదే పొరపాటున చంద్రబాబుకు ఓటు వేస్తే... పథకాలన్నీ ముగింపు. మళ్లీ మోసపోటమే. ఇదే.. ఇదే.. చంద్రబాబు గత చరిత్ర చెప్పిన సత్యం. ఇదే సాధ్యం కాని హామీలతో చంద్రబాబు ఇచ్చిన మేనిఫెస్టోలకు అర్థం. ప్రతీ ఒక్కరూ కూడా ఈ విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. పొరపాటును చంద్రబాబుకి ఓటేయడం అంటే.. కొండచిలువ నోట్లో తల పెట్టడమే అని గుర్తు పెట్టుకోవాలి. అందరికీ ఈ విషయాలు చెబుతూ.. నా మాటలపై ఆలోచన చేయండని జగన్ పిలుపునిచ్చారు. గత 59 నెలల మీ బిడ్డ పాలనలో గతంలో ఎప్పుడూ లేని విధంగా.. ఏకంగా రూ.2.70 లక్షల కోట్ల రూపాయిలు వివిధ పథకాలకు మీ బిడ్డ 130 సార్లు బటన్ నొక్కితే నేరుగా నా అక్కచెల్లమ్మల ఖాతాల్లోకి, వాళ్ల చేతుల్లోకి జమ అవుతున్నాయి. ఎక్కడా లంచాలు లేవు, వివక్ష లేదు. మీ బిడ్డ బటన్‌నొక్కడం..నేరుగా అక్కచెల్లెమ్మల ఖాతాల్లోకి వెళ్లడం. మీ బిడ్డ రాక మునుపు, మీ బిడ్డ పాలనకు మునుపు ఈ విధంగా బటన్‌లు నొక్కడం, నేరుగా ఖాతాల్లోకి వెళ్లడం గతంలో ఎప్పుడైనా జరిగిందా? ఆలోచన చేయండి. ఏకంగా.. గతంలో ఎప్పుడూ చూడని విధంగా 2లక్షల 31 వేల ప్రభుత్వ ఉద్యోగాలు మీ బిడ్డ పాలనలోనే వచ్చాయి. దశాబ్దాలుగా ఉన్న ఉద్యోగాలు 4 లక్షలు. కేవలం 59 నెలల పాలనలోనే రెండు లక్షల ఉద్యోగాలిచ్చాం. గత చరిత్రలో ఇది ఎప్పుడూ జరగలేదని సగర్వంగా చెబుతున్నా. ఇందులో లక్షా 35 వేల మంది మన కళ్లముందు సచివాలయాల్లో కనిపిస్తున్నారు. ఇంతకుముందు అంతా ఎన్నికల మేనిఫెస్టో అంటే ఎన్నికలప్పుడు వస్తారు. రంగురంగుల కాగితాలతో, రంగురంగుల ఆశలకు అబద్ధాలకు రెక్కలు కట్టి చెప్పేవారు. ఎన్నికలు అయిపోయిన తర్వాత ఆ మేనిఫెస్టోను చెత్తబుట్టలో వేసే పరిస్థితి. కనీసం వెతికినా దొరికేది కాదు. ఆ సంప్రదాయాన్ని మార్చి, గతంలో ఎప్పుడూ చూడని విధంగా దేశంలోనూ ఎక్కడా చూడని విధంగా.. ఏకంగా 99? హామీలు నెరవేర్చి, ఆ మేనిఫెస్టోను నేరుగా నా అక్కచె÷-లలెమ్మల కుటుంబాలకే పంపించి, మీ బిడ్డ పాలనలో ఇవన్నీ జరిగాయా? లేదా? మీరే టిక్కు పెట్టండి, మీ జగన్ ఇవన్నీ చేశాడు.. మీరే మీ బిడ్డకు ఆశీస్సులు ఇవ్వండి అంటూ మేనిఫెస్టోకు విశ్వసనీయత తీసుకొచ్చింది మీ బిడ్డ పాలనలోనే. ఆలోచేన చేయండి.. ఇది మీ బిడ్డ పాలనలో కాదా?. ఇప్పుడు నేను గడగడా

# రిజర్వేషన్ల రద్దుపై రాద్ధాంతం

హైదరాబాద్,ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను రద్దు చేస్తుందని బీజేపీపై దుష్ప్రచారం చేస్తున్నాయని మాజీ ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి, మాజీమంత్రి కృష్ణాయాదవ్‌లు ఆరోపించారు. రాజ్యాంగాన్ని మార్చడం, రిజర్వేషన్లను రద్దు చేయడం ఎవరి తరం కాదని ప్రధాని మోదీ స్పష్టమైన ప్రకటన చేసినప్పటికీ కాంగ్రెస్, బీఆర్ఎస్ ఇతర ప్రతిపక్ష పార్టీలు లేనిపోని విమర్శలు చేస్తున్నారని, వాటిని ప్రజలే తిప్పి కొడతారని వారన్నారు. శుక్రవారం బర్కత్‌పుర లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాజ్యాంగానికి, రిజర్వేషన్లకు బీజేపీ కట్టుబడి ఉందని దీనిని ఎస్సీ, ఎస్టీ, బీసీలు గ్రహించి ప్రతిపక్ష పార్టీలకు సరైన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. మతపరమైన రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధమని, వాటిని మాత్రమే రద్దు చేస్తామని బీజేపీ అగ్రనాయకత్వం ప్రకటించిందని స్పష్టం చేశారు. ప్రతిపక్షాల ఆరోపణలపై లీగల్ నోటీసులు జారీ చేశామని పరువు నష్టం దావా కూడా వేస్తామన్నారు. సమావేశంలో బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్. ఎన్. గౌతమ్‌రావు, మహంకాళి జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్‌గౌడ్, బీజేపీ నేతలు వేముల అశోక్‌కుమార్, అమర్‌నాథ్, రచనారెడ్డి, ఎంవీ సుభాష్, రాజశేఖర్‌రెడ్డి, అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

# కొమ్ముకాస్తున్న ఇసి

న్యూఢిల్లీ,ప్రధాని తన ఎన్నికల ప్రసంగాలలో అనేక సార్లు ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారన్న ఆరోపణలపై ఎన్నికల సంఘం ఎలాంటి చర్య తీసుకోవడంలేదు. హోంమంత్రి, ప్రధానుల విషయంలో ఓ రకంగానూ ఇతరలు విషయంలో మరో రకంగానూ వ్యవహరిస్తోందని ఇటీవల ఆరోపణలు వెల్లువెత్తాయి. కెసిఆర్ ప్రసంగాలపై చర్యలు తీసుకున్న ఇసి 48 గంటలపాటు ప్రచారంలో పాల్గొనకుండా ఇటీవల ఆంక్షలు విధించింది. ఇది స్వాగతించాల్సిందే. అయితే అన్ని పక్షాలకు ఇలాగే జరగాలి. ఇక్కడ అధికార, విపక్షం అన్న తేడా కనిపించరాదు. గతంలో పలు సందర్భాల్లో విపక్షాలు వీటిని ప్రస్తావించాయి. ఈ విషయంపై అనేక మంది ఫిర్యాదు చేసినా, కమిషన్ వీటిని ఏ మాత్రం పట్టించుకోలేదు, చర్య తీసుకోలేదు. నేతల ఎన్నికల ప్రచారం,విద్వేష ప్రసంగాలపై కట్టడి ఉండాలి. ఈ క్రమంలో గతంలో సుప్రీంకోర్టు ఎన్నికల కమిషన్‌ను నిలదీయటంతో ఆదిత్యనాథ్, మాయావతి, ఆజంఖాన్, మేనకా గాంధీ వంటి నేతలను రెండు లేదా మూడు రోజుల పాటు ప్రచార ప్రక్రియ నుండి నిషేధించింది. అయితే ప్రధాని నరేంద్ర మోడీపై ఎటువంటి చర్యా తీసుకోలేదు. కమలం గుర్తున్న మీట నొక్కితే అది సైనికుల్ని నిద్ర లేపుతుందని కూడా గతంలో ఓ మారు ప్రధాని మోడీ చెప్పడం కోడ్ ఉల్లంఘనగానే పరిగణించాలి. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రధాని పదేపదే ఉల్లంఘించటంపై కమిషన్ నిర్లిప్తతను నిలదీస్తూ కాంగ్రెస్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారించిన సుప్రీంకోర్టు వివరణ ఇవ్వాలని ఆదేశించినా అప్పట్లో ఇసి పెద్దగా స్పందించ లేదు. పైగా ప్రధాని తన ప్రసంగంలో ఎక్కడా ఎన్నికల ప్రవర్తనా నియమావళి, లేదా ప్రజా ప్రాతినిధ్య చట్ట ఉల్లంఘన జరగలేదని ప్రకటించింది. ఎన్నికల ప్రచారంలో సైనిక దళాల ప్రస్తావన తీసుకు రావద్దని రాజకీయ పార్టీలకు ఇ.సి ఆదేశాలు జారీ చేసినప్పటికీ, మోడీ తన ఎన్నికల ప్రచార సభల్లో ఇందుకు విరుద్ధంగా సైనిక దళాలను ప్రస్తావిస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారన్న ఫిర్యాదులపై స్పందించేందుకు కమిషన్ ఏకపక్షంగా నిరాకరిస్తూ వస్తోంది. ఇప్పటి వరకూ మూడు దశల ఎన్నికలు పూర్తయ్యాయి. నాలుగోదశ సోమవారం జరుగబోతోంది. తనకు అందిన ఫిర్యాదులపై ఎటువంటి చర్యా తీసుకోకుండా ఎన్నికల కమిషన్ మోడీకి స్వేచ్ఛ కల్పించింది. కేంద్రం లోనూ, వివిధ రాష్ట్రాల్లోనూ అధికారంలో వున్న బిజెపి తప్పులపై ఇ.సి నిర్లిప్త ధోరణితో వ్యవహరిస్తోందని విపక్షాలు విమర్శిస్తున్నాయి. భారత ప్రజాస్వామ్య ఎన్నికల సంఘం ప్రధాని నరేంద్ర మోడీకి, అధికార పార్టీకి కొమ్ముకాస్తోందన్న విమర్శలపై ఎలాంటి స్పందనా లేదు. మోడీ, అమిత్‌షా ద్వయం ఎన్నికల ప్రవర్తనా నియమావళిని బాహాటంగా ఉల్లంఘిస్తున్నారని ప్రతిపక్షాలు, మీడియా, ప్రజలు కోడై కూస్తున్నా, ఎన్నికల కమిషన్‌కు చీమ కుట్టినట్టు కూడా లేదు. రాజ్యాంగం ద్వారా తనకు సంక్రమించిన అధికారాలను ఉపయోగించుకుని రాజకీయ పార్టీలను, అభ్యర్థులను హద్దు మీరకుండా కట్టడి చేయాల్సిన ఇసి అధికారంలో ఉన్న వారి ఒత్తిళ్లకు తలొగ్గి పక్షపాతంగా వ్యవహరించడం ఆందోళన కలిగిస్తున్నది. ఎన్నికల ప్రచారంలో అన్ని పార్టీలకు, అభ్యర్థులకు సమాన అవకాశాలు కల్పించడంలో ఎన్నికల కమిషన్ ఘోరంగా విఫలమైంది. ప్రధాని మోడీకి ఒక నీతి, ఇతరులకు మరో నీతి అన్నట్టుగా వ్యవహరిస్తున్నదని ప్రదాన ప్రతిపక్షం కాంగ్రెస్ ఆరోపిస్తోంది. భారత్ వంటి అతిపెద్ద దేశంలో అంపైర్ పాత్ర పోషించాల్సిన ఎన్నికల సంఘమే ఉద్దేశపూర్వకంగా పక్షపాతంతో వ్యవహరిస్తున్నదని విపక్షాలు పదేపదే ఆరోనిస్తున్నాయి. మోడీ, షాల ప్రచారం ఎక్కువ స్థానాల్లో జరుపు కోవడానికి వీలు కల్పించడానికే అసాధారణ రీతిలో దాదాపు రెండు నెలల పాటు ఎన్నికల షెడ్యూల్‌ను సాగదీశారన్న విమర్శలకూ సమాధానం లేదు. ప్రతిపక్షాలు ఫిర్యాదు చేస్తే వారాల తరబడి నాన్చి, చివరికి కోడ్ ఉల్లంఘన ఏమీ జరగలేదంటూ తేల్చేస్తుందని ఆరోపిస్తున్నాయి. ప్రతిపక్షాలు ఆధారాలతో సహా ఆరు ఫిర్యాదులు చేస్తే, ఏ ఒక్క కేసులోనూ చర్య తీసుకోలేదు. ఎన్నికల కోడ్ పేరుతో మన రాష్ట్రంలో ఎన్నికల సంఘం అతిగా వ్యవహరించడం వల్ల గత నెల రోజులుగా పాలన ఎలా పడకెక్కినదీ చూస్తున్నాము.

# ఏపీకి తరలి వెళుతున్న సెటిలర్లు

హైదరాబాద్,పార్లమెంటు ఎన్నికల కన్నా తమకు ఏపీ అసెంబ్లీ ఎన్నికలే ముఖ్యమని హైదరాబాద్, నగర శివారు ప్రాంతాల్లోని ఆంధ్రా సెటిలర్లు తేల్చి చెబుతున్నారు. ఏపీలోనే తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు భారీగా సొంత రాష్ట్రానికి తరలివెళుతున్నారు. పోలింగ్‌కు ముందే ఏపీకి వెళ్లడానికి ఏర్పాట్లు చేసుకున్నారు. పైగా వేసవి సెలవులు కూడా తోడు కావడంతో ఎన్నికలకు వెళ్లి ఆ తరువాత కొద్ది రోజులు సొంతూరులో బంధువులు, స్నేహితులతో కలిసి సరదాగా గడపవచ్చునని భావిస్తున్నారు. దీంతో రైళ్లన్నీ ఫుల్ అయ్యాయి. అదనపు రైళ్లు కూడా నడపడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా ఏపీఎస్ ఆర్టీసీ ఒక్క హైదరాబాద్ నుంచి ఏపీలోని వివిధ ప్రాంతాలకు 626 అదనపు బస్సులు నడపడానికి ఏర్పాట్లు చేసింది. అలాగే బెంగుళూరు నుంచి 200 బస్సులు నడుపనున్నది. పైగా నియోజకవర్గాలవారీగా హైదరాబాద్, బెంగుళూరులలో ఉన్న తమ వారిని తీసుకు వెళ్లడం కోసం ఆయా పార్టీల నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థులు ప్రైవేట్ బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిసింది. అయితే ఈ బస్సులు కూడా ఫుల్ కావడంతో ఏదైనా బస్సు పట్టుకొని ఊరికి వచ్చి ఓటు వేయండి.. బస్సు చార్జీలతో పాటు ఖర్చులకు డబ్బులు ఇస్తామని చెబుతున్నారని సమాచారం.'ఉద్యోగాలు, వ్యాపారాలు హైదరాబాద్‌లోనే చేస్తున్నారు. పిల్లలను ఇక్కడే చదివిస్తున్నారు కదా మరి ఓటు మాత్రం అక్కడ వేయాలని ఎందుకు అనుకుంటున్నారని ప్రశ్నిస్తే.. ఏపీలో అసెంబ్లీ ఎన్నికలు కూడా ఉండటంతో తమకు ఏపీనే తొలి ప్రాధాన్యం అవుతుందని బదులిస్తున్నారు. తమకు రెండు చోట్ల ఓటు ఉన్నా.. తెలంగాణ కంటే ఏపీనే ముఖ్యమని చెపుతున్నారు. పైగా ఏపీ భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలు కావడంతో తాము అక్కడకే వెళుతున్నామని

# మోడీని వెన్నాడుతున్న కాంగ్రెస్ భయం !



ప్రధాని మోడీ ప్రచారం ఇప్పుడంతా కాంగ్రెస్‌ను విమర్శించడానికే సరిపోయింది. కేవలం కాంగ్రెస్ బూచిని చూపి బిజెపికి ఓటేయాలని ఆయన ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రచారంలో స్పష్టం చేశారు. మరోవైపు ప్రధాని మోడీలో ఎక్కడో ఒకచోట కాంగ్రెస భయం వెన్నాడుతున్నట్లుగా కనిపించింది. ఆయన ప్రచారంలో గాంభీర్యత, ఆత్మవిశ్వాసం కానరావడంలేదు. పదేళ్లుగా దేశాన్ని గాడిన పెట్టినట్లు పలు సందర్భాల్లో ప్రకటించారు. 20కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేసినట్లుగా చెప్పుకున్నారు. రక్షణ రంగంలో స్వావలంబన సాధించామని చెప్పుకున్నారు. దేశం ఐదో ఆర్థిక శక్తిగా ఎదిగిందన్నారు. ప్రపంచ దేశాల్లో భారత్ తలెత్తుకునేలా చేశామని అన్నారు. ఇలా అనేక విషయాలు చెబుతూనే కాంగ్రెస్ వస్తే..అంటూ పేలవ ప్రసంగాలు చేస్తున్నారు. ఇన్ని చేసినా ప్రజలు మోడీని నమ్మడం లేదా అన్న అనుమానాలు కలుగు తున్నాయి. అందుకే ఆయన విపక్షాలను, కాంగ్రెస్‌ను లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేయడం ద్వారా ప్రచారం కొనసాగించారు. కాంగ్రెస్ వస్తే జరిగే అనర్థాలను ప్రకటించారే తప్ప..తన పదేళ్ల పాలనా కాలంలో గట్టిగా ఇలా సాధించామని చెప్పలేకపోయారు. దీనిని బట్టి మోడీలో ఆత్మవిశ్వాసం దెబ్బతిన్నదా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. ప్రసంగం కూడా చప్పగా సాగింది. ప్రజల్లో ఉత్తేజం కలగడం లేదు. ఇప్పటికే మూడుదశల్లో ఎన్నికలు పూర్తయ్యాయి. నాలుగోదశ మే 13న జరుగనుంది. అందులో ఉభయ తెలుగు రాష్ట్రాలు ఉన్నాయి. ఈ రెండు రాష్ట్రాల్లో బిజెపికి చెప్పుకోదగ్గ బలం లేదు. గత పదేళ్లలో ఈ రాష్ట్రాలకు పెద్దగా ఒరిగిందేమీ లేదు. ఈ క్రమంలో దేశ సార్వత్రిక ఎన్నికల సమరంలో గెలిచేదెవరన్న ప్రశ్న ఉదయిస్తోంది. గతంలో 2004లో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ఎన్నికల ముందు భారత్ వెలిగిపోతోందన్న నినాదం ఎత్తుకుంది. ఎన్నికల తరవాత కాంగ్రెస్ వెలిగింది. పదేళ్లు అధికారంలో కొనసాగింది. ఇప్పుడు పదేళ్లు మోడీ అధికారంలో ఉన్నారు. కేవలం మోడీ నేతృత్వంలోని బిజెపి మాత్రమే అధికారంలో ఉంది. పదేళ్లుగా మోడీ ఎంత చెబితే అంత. ఏది నిర్ణయిస్తే అదే శాసనం. ఏ నిర్ణయాల్లోనూ చర్చలు లేవు. పార్లమెంటులో అయితే అస్సలు చర్చ లేదు. ఈ క్రమంలో మోడీ ముందే కాంగ్రెస్‌కు అధికారం వస్తుందని వాసన పసిగట్టారా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. ఆయన చేస్తున్న ప్రసంగాల తీరు దీనిని బలపరుస్తోంది. అందుకే కేంద్రంలో అధికారం చేపట్టేదెవరు.. అన్న చర్చ సాగుతోంది. మళ్లీ మోడీ వస్తాడన్న ధీమా ప్రజల్లో కూడా కానరావడం లేదు. ఇప్పటికే మూడు విడతల్లో సగానికి పైగా లోక్‌సభ స్థానాల్లో ఎన్నికలు పూర్తయ్యాయి. మొదటి మూడు విడతల్లో ఎవరిది అధిపత్యం అనేదానిపైనా ఇప్పుడు తీవ్ర చర్చ జరుగుతోంది. మొదటి మూడు విడతల్లో పోలింగ్ తక్కువ నమోదైంది.బీజేపీకి ఈ మూడు విడతల్లో ఎదురుదెబ్బ తగిలిందని ఇండియా కూటమి బలంగా విశ్వసిస్తోంది. ఎన్డీయే బలం గతంకంటే పెరిగింది.. ఇండియా కూటమికి గతంలో వచ్చిన సీట్లు రావంటూ బీజేపీ చెప్పుకుంటోంది. ఈ క్రమంలో మొదటి మూడు విడతల్లో ఎవరిది అధిపత్యం అనే విషయంలో భిన్నమైన అభిప్రాయాలను రాజకీయ విశ్లేషకులు వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి ఇండియా కూటమి అధికారంలోకి రావాలంటే ఈ మూడు విడతల్లో జరిగిన ఎన్నికల్లో ఎక్కువ స్థానాలు గెలుచుకోగలిగితేనే కేంద్రంలో అధికారంలోకి వచ్చే అవకాశం ఉంటుందని, రానున్న నాలుగు విడతల ఎన్నికల్లో ఒక్క తెలంగాణ మినహా మిగతా చోట్ల ఇండియా కూటమికి ఎక్కువ మొత్తంలో సీట్లు గెలిచే అవకాశం లేనట్లు తెలుస్తోంది. మొదటి మూడు విడతల్లోనే కర్ణాటక, తమిళనాడు, కేరళలోని అన్ని స్థానాల్లో ఎన్నికలు పూర్తయ్యాయి. ఈ మూడు రాష్ట్రాల్లో కలిపి 87 స్థానాలు ఉన్నాయి. గత ఎన్నికల్లో తమిళనాడు, కేరళలో ఇండియా కూటమి పక్షాలు ఎక్కువ సీట్లు గెలవగా.. ఎన్డీయే కూటమి కర్ణాటకలో మాత్రమే ప్రభావం చూపించింది. ప్రస్తుతం కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండటంతో ఈ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ మధ్య హోరాహోరీ పోరు జరిగినట్లు తెలుస్తోంది. కర్ణాటక, తమిళనాడు, కేరళ లోని మొత్తం స్థానాలతో పాటు మహారాష్ట్రలో 48 స్థానాలకు గానూ 24 స్థానాలకు మూడు విడతల్లో ఎన్నికలు పూర్తయ్యాయి. 112 స్థానాల్లో ఇండియా కూటమి కనీసం వంద స్థానాలకుపైగా గెలుచుకో గలుగుతుందని అంచనా వేస్తున్నారు. కేరళ, తమిళనాడులో కలిపి 59 స్థానాల్లో క్లీన్ స్వీప్ చేసే అవకాశం ఉందని హస్తం పార్టీ అంచనా వేస్తోంది. మూడు విడతల్లో కలిపి దాదాపు 150 సీట్లు సాధిస్తామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. అదే జరిగితే ఇండియా కూటమి మరో నాలుగు విడతల్లో జరగనున్న 260 స్థానాల్లో 100 నుంచి 120 స్థానాలు గెలుచుకుంటే అధికారంలోకి రావొచ్చని అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో ప్రధాని మరో నాలుగు విడతల్లో ఎక్కువ సీట్లు సంపాదించాలని భావిస్తున్నారు. అందుకే కాంగ్రెస్‌పై ప్రత్యక్ష దాడికి దిగారు. దానిని వంశపారంపర్య పార్టీగా, దేశంలో అన్ని అవలక్షణాలకు కారణంగా చెబుతూ ప్రజలను హెచ్చరిస్తున్నారు. అయోధ్యలో రామమందిరం తీర్పును తిరగతోడుతారంటూ హెచ్చరిస్తున్నారు. ముస్లిం రిజర్వేషన్లు వస్తాయని కూడా హెచ్చరిస్తున్నారు. ఎందుకంటే మొదటి మూడు విడతల్లో జరిగిన ఎన్నికల్లో కర్ణాటక, కేరళ, తమిళనాడులో ఇండియా కూటమి ఎక్కువ సీట్లు గెలిచే అవకాశం ఉంది. అదే సమయంలో గుజరాత్, రాజస్థాన్, ఛత్తీస్‌ఘఢ్, మధ్యప్రదేశ్, అస్సాం, ఉత్తరాఖండ్, యూపీలో బీజేపీ బలంగా ఉంది. ఈ రాష్ట్రాల్లో 127 స్థానాలు ఉన్నాయి. వీటిలో వందకు పైగా గెలుస్తామని ఎన్డీయే నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అలాగే తమిళనాడులో ఎన్డీయే కూటమి 5 నుంచి 10 సీట్లు సాధిస్తుందని, కర్ణాటకలో 15కు పైగా సీట్లు వస్తాయని అంచనా వేస్తోంది. తరువాత నాలుగు విడతల్లో జరగనున్న 260 స్థానాల్లో కనీసం 150 స్థానాల్లో గెలిచినా అధికారానికి ఢోకా లేదని బీజేపీ నేతలు అంచనా వేస్తున్నారు. నాలుగు, ఐదు, ఆరు, ఏడు విడతల్లో ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లో జార్ఖండ్, ఆంధ్రప్రదేశ్, బీహార్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, పంజాబ్, తెలంగాణలు ఉన్నాయి. ఉత్తరప్రదేశ్‌లోనే 54 స్థానాలు ఉన్నాయి. ఆంధప్రదేశ్‌లో 25 స్థానాలు ఉండగా.. ఇక్కడ టీడీపీతో కలిసి బీజేపీ పోటీచేస్తోంది. ఎన్డీయే కూటమికి ఏపీలో ఎక్కువ స్థానాలు వచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. తెలంగాణలో బీజేపీ, కాంగ్రెస్ హోరాహోరీ తలపడుతుండగా డబుల్ డిజిట్ సాధిస్తామని బీజేపీ నేతలు చెబుతున్నా.. కనీసం 6 నుంచి 7 స్థానాలు తప్పకుండా సాధిస్తామని కమలం నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ లెక్కల ప్రకారం తక్కువలో తక్కువ తమకు 270 నుంచి 300 ఈజీగా వస్తాయని బీజేపీ నేతలు చెబుతున్నారు. ఈ క్రమంలో చివరి నాలుగు విడతల్లో ఎక్కువ స్థానాలు సాధించడమే లక్ష్యంగా మోడీ ప్రచారం సాగుతోంది. అయితే చేసిన అభివృద్ధిని గట్టిగా చెప్పలేని దైన్యంలో ఉన్నారు. కాంగ్రెస్‌ను విమర్శించడమే లక్ష్యంగా ఆయన ప్రచారం సాగుతోంది. ఇది దేనికి సంకేతమన్నది జూన్ 4న ఫలితాలను బట్టి వెల్లడి అవుతుంది.

# హర్యానా సంక్షోభం దేనికి సంకేతం?



న్యూఢిల్లీ,సార్వత్రిక ఎన్నికల సమరంలో మూడు విడుతల పోలింగ్ ముగిసి నాలుగో విడుత పోలింగ్ మే 13న జరగనున్న సమయంలో హర్యానా రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. ఎన్నికలకు ముందు లోక్‌సభ సీట్ల పంపకంలో బీజేపీ, జేజేపీ మధ్య చర్చలు బెడిసికొట్టాయి. దీంతో కూటమి విచ్ఛిన్నమైంది. ప్రభుత్వానికి దుష్యంత్ పార్టీ మద్దతు ఉపసంహరించుకోవడంతో మనోహర్ లాల్ ఖట్టర్ సీఎం సీటు కోల్పోవాల్సి వచ్చింది. ఆయన స్థానంలో నాయబ్ సింగ్ సైనీని బీజేపీ అధిష్ఠానం కుర్చోబెట్టింది. ఆయన సీఎం అయిన నాటి నుంచే ప్రభుత్వ మనుగడపై అనుమానాలు రేకెత్తాయి. తాజాగా ముగ్గురు స్వతంత్ర ఎమ్మెల్యేలు ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకోవడంతో నాయబ్ సింగ్ ప్రభుత్వం మైనారిటీలో పడింది. సమయం సందర్భం కోసం ఎదురుచూస్తున్న జేజేపీ చీఫ్ దుష్యంత్.. ముఖ్యమంత్రి సైనీ అసెంబ్లీలో తన బలాన్ని నిరూపించుకోవాలని డిమాండ్ చేయడమే కాదు, ఈ మేరకు రాష్ట్ర గవర్నర్‌కు లేఖ రాశారు.

బలనిరూపణలో ఏదైనా జరగొచ్చు

90 స్థానాలున్న హర్యానా అసెంబ్లీలో ప్రస్తుత సభ్యుల సంఖ్య (మాజీ సీఎం మనోహర్‌లాల్ ఖట్టర్, స్వతంత్ర ఎమ్మెల్యే రంజిత్ చౌతాలా రాజీనామాలతో) 88కు పడిపోయింది. ఇందులో బీజేపీకి 40 మంది సభ్యుల బలం ఉన్నది. ఇద్దరు స్వతంత్ర ఎమ్మెల్యేలు, హర్యానా లోక్‌హిత పార్టీ ఏకైక సభ్యుడు ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నారు. అయినా ఇంకా ఇద్దరు సభ్యుల మద్దతు కావాలి. ఇక కాంగ్రెస్‌కు 30 మంది సభ్యులున్నారు.జేజేపీకి 10 మంది ఎమ్మెల్యేలున్నారు. మరో ముగ్గురు స్వతంత్ర సభ్యులు కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించారు. అయినా కాంగ్రెస్ బలం 43గానే ఉన్నది. అధికారంలోకి రావాలంటే మరో స్వతంత్ర ఎమ్మెల్యే, ఐఎన్ఎల్‌డీ సభ్యుడు మద్దతు ఇవ్వాల్సి ఉన్నది. ప్రస్తుత రాజకీయ పరిణామాలు చూస్తుంటే సర్కార్ మనుగడకు ఎలాంటి ఇబ్బంది లేదని సైనీ అంటున్నా బల నిరూపణ సమయంలో ఏదైనా జరగొచ్చు అంటున్నారు రాజకీయ పరిశీలకులు.

బీజేపీకి ఎన్నికల వేళ సవాల్

2019లో రాష్ట్రంలోని 10 లోక్‌సభ స్థానాలు గెలుచుకున్న బీజేపీకి ఇప్పుడు ఈ రాజకీయ సంక్షోభం పెద్ద సవాల్ విసిరింది. అటు పంజాబ్, ఇటు ఢిల్లీకి మధ్య ఉండే హర్యానా రాష్ట్ర రాజకీయ పరిణామాల ప్రభావం ఆ రెండు రాష్ట్రాలపై పడుతుందని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయపడుతున్నారు. పంజాబ్‌లో 13, ఢిల్లీలో 7, హర్యానాలో 10 మొత్తం 30 స్థానాలలో ఈ ప్రభావం ఉంటుంది. మే 25న ఆరో దశలో హర్యానా, ఢిల్లీలోని మొత్తం స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. చివరి దశలో పంజాబ్‌లోని 13 స్థానాలకు జూన్ 1న పోలింగ్ జరగనున్నది.

జాట్‌ల కోట హర్యానా

ఎమ్మెల్యేల రాజీనామాలు, స్వతంత్ర ఎమ్మెల్యేల మద్దతు ఉపసంహరణతో బీజేపీ మెజారిటీ కోల్పోయింది. కాబట్టి సైనీ సర్కార్ బలాన్ని నిరూపించుకునేలా తక్షణమే అసెంబ్లీలో విశ్వాస పరీక్ష నిర్వహించాలి. సైనీ ప్రభుత్వాన్ని పడగొట్టడానికి కాంగ్రెస్ నేత భూపిందర్‌సింగ్ హుడా చర్యలు చేపట్టాలని దుష్యంత్ డిమాండ్ చేస్తున్నారు. హర్యానా జాట్ కమ్యూనిటీకి బలమైన కోటగా పేరుగాంచింది. ఓటర్లలో ఈ సామాజికవర్గం 29 శాతం ఉంటారు. ఓటింగ్‌లో వీరి ప్రభావం కచ్చితంగా ఉంటుంది.దీనికితోడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా ఏడాదిపాటు దేశవ్యాప్తంగా రైతులు నిరసన చేసిన సంగతి తెలిసిందే. ఈ ఆందోళనలో మిగిలిన రాష్ట్రాల రైతులకంటే.. పంజాబ్, హర్యానా రైతులు తీవ్రస్థాయిలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేశారు. రైతుల నిరవధిక నిరసనతో చిక్కుల్లో ఉన్న బీజేపీకి దుశ్యంత్ తాజాగా చేసిన వ్యాఖ్యలు ఇబ్బందిగా మారాయి. వ్యవసాయ చట్టాలను వ్యతిరేకిస్తూ బీజేపీ మిత్రపక్షమైన శిరోమణి అకాలీదళ్.. ఎన్డీయే నుంచి బయటికి వచ్చింది.ఆ సమయంలో హర్యానా ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న దుష్యంత్‌పై తీవ్ర ఒత్తిడి పెరిగింది. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ “రైతులకు కనీస మద్దతు ధర ఇవ్వాలని వారు ప్రధానంగా డిమాండ్ చేస్తున్నారు. కేంద్రం కూడా అందుకు ఒప్పుకొన్నది. అంతేకాకుండా వారికి లిఖితపూర్వక హామీ కూడా ఇచ్చింది” అని అన్నారు. ఇప్పుడు ఆ రాష్ట్రంలో రైతుల కనీస మద్దతు ధరతోపాటు నిరుద్యోగం వంటివి ప్రధానాంశాలు అయ్యాయి. దీన్నిబట్టి అక్కడ లోక్‌సభ ఎన్నికల ఫలితాలు ఎలా ఉండబోతున్నాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.

నాలుగు, ఐదో దశ ఎన్నికలపై ప్రభావం!

మూడు దశల్లో ఎన్డీఏ కూటమికి నిరాశాజనక ఫలితాలే రావొచ్చు అనే వాదనలు వినిపిస్తున్న సమయంలో మే 13న జరగనున్న నాలుగో దశలో ఏపీ (25), బీహార్ (5), ఝార?ండ్, (4), మధ్యప్రదేశ్ (8), మహారాష్ట్ర (11), ఒడిశా (4), తెలంగాణ (17), యూపీ (13) , బెంగాల్ (8), జమ్ముకశ్మీర్ (1).. పది రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల్లో కలిపి 96 స్థానాలకు పోలింగ్ జరుగుతుంది. మే 20న జరగనున్న ఐదో దశలో బీహార్ (5), ఝార?ండ్ (3), మహారాష్ట్ర (13), ఒడిషా (5), యూపీ (14), బెంగాల్ (7), జమ్ముకశ్మీర్ (1), లద్దాఖ్ (1).. ఎనిమిది రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల్లో కలిపి 49 స్థానాలకు పోలింగ్ జరగనున్నది.నాలుగో, ఐదో దశల్లో జరిగే రాష్ట్రాల్లో యూపీ, మధ్యప్రదేశ్ మినహా ఎన్డీఏ కూటమికి మెజారిటీ సీట్లు వచ్చే అవకాశాలు తక్కువే. ఈ సమయంలో హర్యానా సంక్షోభం ఆరో, ఏడో దశల్లో జరిగే 114 నియోజకవర్గాలపై ఎంతో కొంత ఉంటుందని పరిశీలకులు అంటున్నారు. అంతిమమంగా అది కాషాయపార్టీకే ఎక్కువ నష్టం చేస్తుందని రాజకీయవర్గాల్లో చర్చ జరుగుతున్నది.

# సింహాచలం అప్పన్న నిజరూప దర్శనం

విశాఖపట్టణం,వైశాఖ శుద్ధ తదియ పర్వదినాన్ని పురస్కరించుకుని సింహాచలంలో చందనోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. వేకువజామున ఒంటి గంటకు సుప్రభాత సేవతో అప్పన్న స్వామిని మేల్కొలిపి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామి దేహంపై ఉన్న చందనాన్ని తొలగించి నిజరూపంలోకి తీసుకొచ్చారు. వేకువజాము నుంచే సింహగిరిపై భక్తులు బారులు తీరారు. గోవింద నామాలతో సింహాచల పుణ్యక్షేత్రం మారుమోగుతోంది. ప్రముఖ పుణ్యక్షేత్రం సింహాచలం అప్పన్న స్వామి చందనోత్సవం సందర్భంగా స్వామి భక్తులకు నిజరూప దర్శనం ఇస్తున్నారు. ఆలయ అనువంశీ ధర్మకర్త అశోక్‌గజపతి రాజు కుటుంబ సభ్యులు తొలి పూజ చేసుకున్నారు. అలాగే స్వరూపానంద సరస్వతి, దేవదాయ శాఖ, అధికారులు, పలువురు న్యాయమూర్తులు.. స్వామివారి నిజరూప దర్శనం చేసుకున్నారు. శుక్రవారం తెల్లవారి జాము మూడు గంటల నుంచి ఆలయ అధికారులు సాధారణ భక్తులకు దర్శనం కల్పించారు. గత ఏడాది ఇబ్బందుల నేపథ్యంలో ఈసారి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. స్వామివారి నిజరూప దర్శనం చేసుకునేందుకు భక్తులు పోటెత్తారు. కాగా స్వామి వారి నిజరూపాన్ని భక్తులు దర్శించుకునేందుకు ఈ నేల 3వ తేదీ నుంచి 7వ తేదీ వరకు టికెట్లు విక్రయించారు. అక్షయ తృతీయ పర్వదినాన్ని పురస్కరించుకుని సింహాద్రి అప్పన్న చందనోత్సవం నిర్వహిస్తున్నారు. స్వామివారి నిజరూప దర్శన టికెట్లు రూ.300, రూ.వెయ్యి టికెట్లు బ్యాంకుల ద్వారా, సింహగిరిపై టికెట్ల విక్రయ కేంద్రాల ద్వారా భక్తులకు అందుబాటులో ఉంచారు. ఈ టికెట్లు లేని భక్తులు ఉచిత దర్శనం క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకోవచ్చు. సింహాద్రి అప్పన్నకు అక్షయ తృతీయ రోజున జరిగే చందనోత్సవం చాలా విశిష్టమైనది.

# మోదీ హయాంలో వ్యవస్థలు ధ్వంసం

ఖమ్మం,దేశంలో ఆటవిక రాజ్యం కొనసాగుతున్నదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు విమర్శించారు. మోదీ హయాంలో వ్యవస్థలు ధ్వంసమయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్షాలపై ఐటీ, ఈడీలను ప్రయోగిస్తుందన్నారు. బీజేపీకి అనుకూలంగా ఉన్నవారిపై ఒక్క దాడైనా జరిగిందా అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. దేశంలో ఇప్పటివరకు మూడు వేల ఈడీ కేసులు నమోదయ్యాయని చెప్పారు. వాటిలో ఒక్కటి కూడా నిరూపితం కాలేదని చెప్పారు. రాజకీయ కక్షతో దాడులు చేస్తున్నారని ఆరోపించారు. ప్రధాన నేరస్తుడు పీఎం మోదీయేనని చెప్పారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రగతిశీల శక్తులు ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యేలను లొంగదీసుకునేందుకు వందల కోట్లు ఖర్చు చేస్తున్నారని విమర్శించారు.

# కళ్లకు గంతలు !

న్యూఢిల్లీ,దేశవ్యాప్తంగా ఎన్నికలు జరుగుతున్న వేళ ప్రజలు ఏ పార్టీకి ఓటేస్తారన్నది ..ఎవరిని గెలిపిస్తారన్నది జూన్ 4న ఫలితాలతో తేలనుంది. కేంద్రంలో అధికారంలో ఉన్నది బిజెపి మాత్రమే. మోడీ ప్రభుత్వం మరోమారు అధికారం కోసం గట్టి ప్రయత్నాల్లో ఉంది. ఈ క్రమంలో ప్రధాని మోడీ ఛరిష్మా.. సోషల్ మీడియా ప్రచారాలను ఉధృతం చేస్తోంది. దేశంలో మోడీని అవతారపురుషుడిగా కీర్తిస్తూ..గత పాలకులంతా పాపులుగా చిత్రీకరిస్తూ..బిజెపి సోషల్ మీడియా కోడై కూస్తోంది. సోషల్ మీడియాలో నిత్యం ప్రధాని నరేంద్ర మోడీ గురించి గొప్పలు బహుళ ప్రచారంలో ఉన్నాయి. ఆయన తుమ్మినా దగ్గినా అదో విజయంగా ప్రచారం సాగుతోంది. ఆయన అనేక విజయాలు సాధించినట్లు చెబుతున్నారు. మోడీ వచ్చిన తరవాత దేశం దశదిశ మారిందన్న ప్రచారం విపరీతంగా ఉంటోంది. అలాగే ఆయన మాత్రమే ఈ దేశాన్ని ఉద్దరించాడన్న ప్రచారం జోరుగా సాగుతోంది. భారత్ కోసం పుట్టిన వరపుత్రుడని ప్రచారం చేస్తున్నారు. ఏ దేశం వెళ్లినా..ఏ దేశాధినేతతో మాట్లాడినా.. ఏదైనా శంకుస్థాపన చేసినా..ఏ ప్రారంభోత్సవం చేసినా ఆహా ఓహో అంటూ పుంఖానుపుఖాలుగా ప్రచారాలు వస్తున్నాయి. ప్రతి ఎన్నికల్లోనూ ఇది మరింత శృతి మించి సాగుతోంది. ఇప్పుడు సార్వత్రిక ఎన్నికల్లోనూ ఇదే ధోరణిలో ఉంటోంది. నిజానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశాన్ని అప్పులకుప్పగా మార్చేసింది. గడిచిన 9 ఏండ్లలో ఏటా సగటున రూ.10 లక్షల కోట్ల అప్పులు చేసింది. ఫలితంగా 68 ఏండ్ల స్వతంత్ర భారతదేశంలో తీసుకొన్న అప్పుల కన్నా 9 ఏండ్ల మోదీ పాలనలో తీసుకొన్న అప్పులే ఎక్కువయ్యాయి. ఎడాపెడా అప్పులు చేసిన ఘనత నరేంద్ర మోదీదేనన్న విమర్శలు వ్యక్తమవు తున్నాయి. మరోవైపు పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్‌పై పన్నులు, సెస్సుల రూపంలో ప్రజల ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. ఎంతసేపు ఆదానీ అంబానీలకు దోచిపెట్టడం, వారిని మరింత సంపన్నులగా తీర్చిదిద్దే పనులు చేపట్టడం మినహా చేస్తున్న ఘనకార్యాలు ఏవీ లేవు. దేశవ్యాప్తంగా బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు సహా 18 మెగా ప్రాజెక్టుల నిర్మాణానికి రూ.5 లక్షల కోట్ల అంచనా ఖర్చుతో పునాదిరాళ్లు తమ పేర్లతో వేసుకొన్నారు. వాటికి పెట్టుకొన్న గడువు కూడా తీరిపోయింది. ఒక్క తట్టెడు మట్టితీసిన పని కూడా జరగ లేదు. రూ.80 లక్షల కోట్ల అప్పుల సంగతి దేవుడెరుగు.. ఏటా రూ.3 లక్షల కోట్లు పెట్రో బాదుడుతోనే వసూలు చేస్తున్నారు. ఇవన్నీ ఏమయ్యాయంటే.. రాష్ట్రాలు వ్యాట్ తగ్గించాలని సుద్దులు చెబుతారు. దారుణంగా అప్పులు చేస్తున్న తీరు ఒక వైపు అయితే... జిఎస్టీ పేరుతో వసూళ్లు చేస్తున్న పన్నులు మరోవైపు గుట్టలుగా పెరుగుతున్నా సామాన్యలకు ఉపశమనం కలిగించే పని ఒక్కటంటే ఒక్కటి కూడా చేయడం లేదు. ఇలా వచ్చిన డబ్బును ఏం చేస్తున్నారని అడిగితే..గత ప్రభుత్వాలు చేసిన అప్పులను తీర్చేస్తున్నామంటూ సామాజిక మాధ్యమాల్లో పుంఖానుపుంఖాలుగా ప్రాచరం చేస్తున్నారు. అభివృద్ధికి ఖర్చు చేస్తున్నామని, మౌళిక వసతులు పెంచామని చర్చల్లో ప్రకటిస్తున్నారు. ఇకపోతే సోషల్ మీడియా ప్రచారంలో బిజెపి నేతలు ఆరితేరారు. మోదీ ప్రభుత్వం చేసిన 80 లక్షల కోట్ల అప్పుతో చేసిన ఘనకార్యా లేంటో బీజేపీ నేతలు చెప్పగలరా అంటే సమాధానం రాదు. ఇంతకీ ఏం జరిగిందో ఎక్కడా చర్చ జరగదు. బ్రహ్మాండంగా దేశాన్ని నడిపిస్తే దానినీ పార్లమెంటులో చర్చించరు. రైతుల కోసం అంటూ ప్రవేశ పెట్టిన సాగు చట్టాలపై నా చర్చించరు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని చెప్పి రైతలను వంచించినా చర్చించరు. జిఎస్టీ పేరుతో పన్నులు బాదుడుపైనా చర్చించడం లేదు. నిజానికి మోడీ అధికారంలోకి వచ్చాక పార్లమెంటులో చర్చ అన్నది పక్కకు పోయింది. ఏ అంశమైనా సోషల్ మీడియా ప్రచారం తప్ప చట్టసభల్లో చర్చించడం లేదు. లక్షన్నర కోట్లకు పైగా జిఎస్టీ వసూళ్లు అమోఘం అంటున్నారు. నిజానికి అంతగా ముక్కుపిండి వసూలు చేస్తున్న తీరుపై చర్చించరు. జిఎస్టీతో ప్రజలు ఏ విదంగా పీల్చిపిప్పిచేయబడుతున్నారో చెప్పడం లేదు. చివరకు మనం పైసాపైసా కూడబెట్టుకుని చెమటోడ్చి సంపాదించిన డబ్బులతో హెల్త్ ఇన్సూరెన్స్, జీవిత బీమా చేయించుకున్నా..జిఎస్టీ పేరుతో బాదేస్తున్నారు. దీనిపై చర్చించడం లేదు. ఇకపోతే సామాన్యుల సొంతింటి కల నెరవేరడం లేదు.

# ఖాళీ అవుతున్న భాగ్యనగరం ..పోలింగ్‌కు పోదాం పా!



హైదరాబాద్,ఏపీ, తెలంగాణలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తయ్యాయి. 13న తెలంగాణలో లోక్‌సభ, ఏపీలో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలకు పోలింగ్? జరగనుంది. అయితే.. ఈ ఓట్ల పండుగ కోసం హైదరాబాద్? మహా నగరం నుంచి జనం పెద్ద ఎత్తున తరలిపోతున్నారు. పోలింగ్?కు పోదాం పా.. అంటూ సొంతూళ్లకు పయనమయ్యారు. దీంతో హైదరాబాద్ సిటీ ఖాళీ అవుతోంది. రహదారులు, బస్సులు, రైళ్లు కిక్కిరిసిపోతున్నాయి. రద్దీకి తగ్గట్టు స్పెషల్ ట్రైన్లు, బస్సులను ఏర్పాటు చేసినా పట్టు చాలడం లేదు. దీంతో కొంతమంది లీడర్లు సొంతంగా వాహనాలను సమకూర్చి ప్రయాణ ఏర్పాట్లు చేస్తున్నారు. ఉపాధి నిమిత్తం తెలంగాణ రాజధాని హైదరాబాద్‌కు వచ్చిన చాలామంది తమ అభిమాన పార్టీకి ఓటు వేసేందుకు సొంతూళ్లకు పయనవుతున్నారు. తెలంగాణలోని పలు జిల్లాలతోపాటు.. ఏపీ వైపు వెళ్లే బస్సులు జనంతో కిక్కిరిసిపోతున్నాయి. నెల రోజుల క్రితమే రైలు రిజర్వేషన్లు అయిపోయాయి. వందల్లో వెయిటింగ్ లిస్టులు కనిపిస్తున్నాయి. ఇక.. రెండు రాష్ట్రాల ఆర్టీసీ సంస్థలు పదుల సంఖ్యలో ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినా అన్నింటిలో సీట్లు రిజర్వ్ అయిపోయాయి. అదనంగా నడిపేందుకు బస్సులు లేకపోవడంతో ఏపీఎస్ ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్‌లను సిద్ధం చేస్తోంది. సికింద్రాబాద్ నుంచి బస్సులో విశాఖకి 12 గంటలకుపైగా పడుతుండటంతో ఏపీ స్లీపర్‌కి డిమాండ్ పెరిగింది. ఎన్నికల సీజన్ కావడంతో ఎప్పుడూ లేనంతగా ప్రైవేట్ బస్సుల టికెట్ ధరలు పెంచేశాయని చాలామంది అంటున్నారు.

కలిసి వచ్చిన వేసవి సెలవులు..

హైదరాబాద్ నుంచి విజయవాడ, నర్సాపురం, కాకినాడ, విశాఖ వైపు వెళ్లే రైళ్లలో ఈనెల 12వ తేదీ వరకే రిజర్వేషన్లు పూర్తయిపోయాయి. నెల్లూరు, తిరుపతి వైపు మార్గంలో దాదాపు ఇదే పరిస్థితి తలెత్తుతోంది. ఈనెల 10, 11న దూర ప్రాంత రైళ్లలో వందల సంఖ్యలో వెయిటింగ్‌లిస్ట్ ఉంది. మరి కొన్నింట్లో పరిమితి దాటినట్లు సమాచారం అందుతోంది. సికింద్రాబాద్ నుంచి వెళ్లే వివిధ స్పెషల్ రైళ్లలో భారీగా వెయిటింగ్ లిస్ట్ కనిపిస్తోంది. వేసవి సెలవుల దృష్ట్యా ప్రయాణికుల అవసరాలకి అనుగుణంగా టీఎస్ఆర్టీసీ అదనపు బస్సులు నడిపిస్తోంది. ముందుగా బుక్ చేసుకున్న వారికి టికెట్ ధరపై 10శాతం రాయితీ కూడా ఇస్తున్నట్లు ఎండీ సజ్జనార్ తెలిపారు. దీంతో అన్ని బస్సుల్లో ముందస్తు బుకింగ్స్? అయిపోయినట్టు తెలుస్తోంది.

సొంతూళ్లకు ఉరుకులు, పరుగులు..

గతంలో ఆంధ్రప్రదేశ్ ఉమ్మడిగా ఉన్నప్పుడు తెలంగాణ, కోస్తాంధ్ర, రాయలసీమలో వేర్వేరు సమయాల్లో పోలింగ్ జరిగేది. దీంతో ఏపీ ఓటర్లు రెండు చోట్ల ఓట్లు వేసేవారు. 2004, 2009లో తెలంగాణతో పాటు, ఉత్తరాంధ్ర జిల్లాలకు ఓసారి, ఆంధ్రలోని మిగిలిన ప్రాంతాలకు, రాయలసీమతో కలిపి మరోసారి ఎన్నికలు జరిగాయి. 2014లో తెలంగాణ జిల్లాల్లో ఎన్నికలు ముగిసిన వారం రోజుల తర్వాత ఆంధ్ర, రాయలసీమల్లో ఎన్నికలు జరిగాయి. దీంతో హైదరాబాద్‌లో ఓటున్న సీమాంధ్రులు తొలుత తెలంగాణలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆ తర్వాత అదే ఓటర్లు ఆంధ్ర ప్రాంతంలో ఓటింగ్‌లో తమ ఓటును వేశారు. అయితే.. ఈసారి ఇలా వీలు కావడంలేదు. ఎందుకంటే మే 13న తెలంగాణ, ఏపీలో ఒకే దఫా ఎన్నికలు జరగనుండటమే ఇందుకు కారణం.

వరుస సెలవులూ కారణమే..

ఏపీలో అసెంబ్లీ, లోక్?సభ ఎన్నికలు జరుగుతుండగా, తెలంగాణలో లోక్?సభ ఎన్నికలు మాత్రమే జరుగుతున్నాయి. గతంలో రెండు చోట్ల ఓట్లు వినియోగించుకునే దాదాపు 40-50 లక్షల మంది ఓటర్లు ఎక్కడో ఒకచోటే ఓటు హక్కును వినియోగించాల్సి వస్తోంది. ఏపీ ఓటర్లు 13న ఏపీలోనే ఓటేసేందుకు ఆసక్తితో ఉన్నట్లు తెలుస్తోంది. పోలింగ్ 13న సోమవారం జరగనుంది. అంతకు ముందు ఆదివారం, రెండో శనివారాలు సెలవులు రానున్నాయి. వరుసగా మూడు రోజుల సెలవులతో సొంతూళ్లకు ఓటర్లు క్యూ కడుతున్నారు.

ఈ జిల్లాల వారే హైదరాబాద్‌లో ఎక్కువ..

లక్షల మంది ప్రజలు వివిధ ప్రాంతాల నుంచి హైదరాబాద్‌కు వలసలు వచ్చి ఉపాధి, విద్య, ఉద్యోగ అవసరాల కోసం ఉమ్మడి రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నారు. ఇలా 40-50 లక్షల మందికి హైదరాబాద్‌తోపాటు వారి సొంత ప్రాంతాల్లోనూ ఓటు హక్కు ఉన్నట్లు తెలుస్తోంది. రెండు చోట్ల ఓటు హక్కు కలిగిన వారిలో ఎక్కువగా తూర్పు, పశ్చిమ గోదావరి, గుంటూరు. కృష్ణా జిల్లాల వారే ఉన్నారని అనధికారిక సమాచారం. ఇలా రెండేసి చోట్ల ఓటు హక్కున్న ఓటర్లు ఎక్కువగా కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్, మల్కాజ్‌గిరి, సనత్‌నగర్, ఎల్బీనగర్‌లలో ఉండొచ్చని అంచనా.

# ఎన్నికల ప్రచారంలో 'అంబానీ', 'అదానీ'!



న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికల ప్రచారంలోకి అధికార, ప్రతిపక్ష పార్టీలు భారతదేశపు కుబేర పారిశ్రామిక వేత్తలు ముకేశ్ అంబానీ, గౌతం అదానీని లాగాయి. ఈ ఇద్దరు శతకోటీశ్వరులు ఇచ్చిన ఎన్నికల విరాళాలపై పరస్పరం ఆరోపణలు గుప్పించుకుంటున్నాయి. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై చేసే విమర్శల్లో రాహుల్ గాంధీ ఎందుకు అంబానీ, అదానీ పేర్లను ప్రస్తావించడం ఆపేశారని తెలంగాణలో ఎన్నికల ప్రచారం సందర్భంగా తొలుత ఈ అంశాన్ని ప్రధాని మోదీ లేవనెత్తారు. వారి నుంచి కాంగ్రెస్‌కు రాజకీయ విరాళాలు అందాయా? అని సందేహం వ్యక్తం చేశారు.వాళ్లపై విమర్శలను ఆపేందుకు అంబానీ, అదానీ నుంచి ట్రక్కుల్లో నల్లధనం అందిందా? అని ప్రశ్నించారు. 'ఐదేళ్లుగా వాళ్లు అదానీ, అంబానీపై విమర్శలు గుప్పించారు. రాత్రికి రాత్రే వాటిని ఆపేశారు. ఇది అనుమానాలు రేకెత్తిస్తున్నది. దానర్థం మీరు కొన్ని ట్రక్కుల దొంగ డబ్బు, నల్లధనం అందుకున్నారా? ఎంత నల్లధనం అందింది? ఈ విషయంలో మీరు జాతికి సమాధానం చెప్పాలి' అని మోదీ తన ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్‌నుద్దేశించి ప్రశ్నించారు.

దమ్ముంటే అదానీ, అంబానీల వద్దకు ఈడీ, సీబీఐని పంపండి: రాహుల్

మోదీ వ్యాఖ్యలపై అంతే దీటుగా స్పందించిన కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ.. తమ పార్టీకి నల్లధనాన్ని పంపారో లేదో సీబీఐ లేదా ఈడీతో దర్యాప్తు చేయించే దమ్ముందా? అని మోదీకి సవాలు విసిరారు. మోదీ తన వ్యక్తిగత అనుభవం నుంచి మాట్లాడుతున్నారా? అని సందేహం వ్యక్తం చేశారు. 'మోదీజీ.. మీరు కొంత భయపడుతున్నారా? అదానీ, అంబానీల గురించి మీరు గది తలుపులు వేసుకున్నప్పుడే మాట్లాడుతారు.కానీ.. మొదటిసారి అదానీ, అంబానీల గురించి మీరు బహిరంగంగా మాట్లాడుతున్నారు' అని ఒక వీడియో సందేశంలో రాహుల్ పేర్కొన్నారు. 'వాళ్లు ట్రక్కుల్లో డబ్బులు ఇస్తారని మీకు తెలుసు. ఇది మీ వ్యక్తిగత అనుభవమా? ఒక పని చేయండి.. సీబీఐ లేదా ఈడీని వారివద్దకు పంపండి. లోతుగా దర్యాప్తు చేయండి. కానీ.. భయపడకండి' అని రాహుల్ కౌంటర్ ఇచ్చారు. బీజేపీ అవినీతి ట్రక్కుకు డ్రైవర్ ఎవరో, హెల్పర్ ఎవరో దేశం మొత్తానికి తెలుసు' అని ఎక్స్‌లో ఉంచిన వీడియోలో రాహుల్ విమర్శించారు.

అబద్ధాలు చెప్పడమే పనిగా పెట్టుకున్నారా?: ప్రియాంక

కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా సైతం తీవ్రంగా స్పందించారు. రాహుల్ గాంధీ గురించి యావత్ బీజేపీ యంత్రాంగం పెద్ద ఎత్తున అబద్ధాలను ప్రచారం చేస్తున్నదా? అని ప్రశ్నించారు. 'అదానీ, అంబానీ పేర్లను నేరుగా రాహుల్ ప్రస్తావించకున్నా.. వారిద్దరి గురించి ప్రతి సమావేశంలో చెబుతున్నారు. వాళ్ల గురించిన నిజాలను ఆయన ప్రజల ముందు ఉంచుతున్నారు. బడా పారిశ్రామికవేత్తలతో బీజేపీ మిలాఖత్ అయిందని ప్రతిరోజూ మేం ప్రజలకు చెబుతూనే ఉన్నాం' అన్నారు.

వాళ్ల వద్ద నల్లధనం ఉందని మీకు తెలుసా?: జైరాం రమేశ్

ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ కూడా మోదీ టార్గెట్‌గా ఘాటు విమర్శలు చేశారు. 'స్పష్టమైన మెజార్టీ రావటం లేదని మోదీకి అర్థమైంది. అందుకే ఆయన దిగ్భ్రమలో ఉండి.. తన సొంత స్నేహితులపైనే దాడి చేస్తున్నారు' అని విమర్శించారు. 'హమ్ దో హమారే దో పప్పా ఏం చెబుతున్నాడు? తన ఇద్దరు స్నేహితులు అంబానీ, అదానీ వద్ద ట్రక్కుల కొద్దీ నల్లధనం ఉందని చెబుతున్నాడు' అని వ్యాఖ్యానించారు. 'ప్రధానీ.. మీ సంచలన ప్రకటనతో కొన్ని ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మొదటిది 2016 నవంబర్ 8వ తేదీన మీరు టీవీల ముందుకు వచ్చి పెద్ద నోట్ల రద్దు విషయాన్ని ప్రకటించారు. ఈ రోజు ఎనిమిదేళ్ల తర్వాత ఇద్దరు వ్యాపారవేత్తల వద్ద సంచుల కొద్దీ నల్లధనం ఉన్నదని చెబుతున్నారు. రెండో అంశం.. అవినీతికి పాల్పడ్డారంటూ ఇద్దరు ముఖ్యమంత్రులను జైల్లో పెట్టిన మీరు.. ఈ ఇద్దరు వ్యక్తుల వద్ద అంత నల్లధనం ఉంటే.. ఈడీ, సీబీఐ ఎందుకు వారిపై చర్యలు తీసుకోవడం లేదు? ఈడీ, సీబీఐలు కుంభకర్ణుడిలా నిద్రపోతున్నాయా?' అని జైరాం రమేశ్ ప్రశ్నించారు. 'గడిచిన పదేళ్లలో ప్రైవేటీకరణ జరుగుతున్నది. ప్రతిదీ వాళ్లకు అమ్మేస్తున్నారు' నల్లధనం ఎక్కడి నుంచి వస్తున్నది? మీరు సమాధానం చెప్పాలి. అసలు నిజం ఏంటంటే.. మీరు దిగ్భ్రమలో ఉన్నారు. ఇబ్బందులు పడుతున్నారు. జూన్ 4వ తేదీన మీకు స్పష్టమైన మెజార్టీ రాదని మీకు తెలిసిపోయింది. అందుకే మీరు అన్ని రకాల అంశాలను లేవనెత్తుతున్నారు' అని ఆయన విమర్శించారు.

అదానీ, అంబానీల వద్ద నల్లధనం ఉందని మోదీ అంగీకరించారు: గెహ్లాట్

అదానీ, అంబానీల వద్ద పెద్ద ఎత్తున నల్లధనం ఉందన్న విషయాన్ని మోదీ అంగీకరించినట్టయిందని కాంగ్రెస్ సీనియర్ నేత అశోక్ గెహ్లాట్ వ్యాఖ్యానించారు. 'బాగుంది.. మొత్తానికి పదేళ్లుగా తాను టచ్ చేయడానికి భయపడిన అదానీ, అంబానీల వద్ద పెద్ద ఎత్తున నల్లధనం ఉందని మోదీ బహిరంగంగానే చెప్పారు' అని ఎక్స్‌లో పేర్కొన్నారు. 'డబ్బులతో ఉన్న సంచులు, ట్రక్కులను ఎక్కడ ఖాళీ చేశారో కూడా మోదీ చెప్పాలి' అన్నారు. 'రాహుల్‌గాంధీ సత్యం కోసం దీర్ఘకాలంగా పోరాటం చేస్తున్నారు. అంతిమ విజయం సత్యానిదే. జూన్ 4న సత్యం జయిస్తుంది' అని రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి కూడా అయిన గెహ్లాట్ తన పోస్టులో పేర్కొన్నారు.

# ఎన్నికల ఫలితాలతో రేవంత్.. కేసీఆర్ ఫ్యూచర్ తేలనుందా?

హైదరాబాద్,తెలంగాణ ముఖ్యమంత్రి హోదాలో ఉన్న రేవంత్ రెడ్డి.. విపక్ష నేతగా వ్యవహరిస్తున్న కేసీఆర్.. ఇద్దరికి ప్రాణసంకటంగా మారాయి సార్వత్రిక ఎన్నికలు. ఈ ఎన్నికల్లో విజయం ఇద్దరికి అత్యవసరం. ఈ విషయంలో ఏ మాత్రం తేడా వచ్చినా ఇద్దరికి ఇబ్బందులు తప్పవని చెబుతున్నారు. తెలంగాణలో మొత్తం 17 ఎంపీ స్థానాలు ఉన్న సంగతి తెలిసిందే. ఇందులో హైదరాబాద్ లోక్ సభ స్థానాన్ని మజ్లిస్ కు వదిలేయాల్సిందే. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆ పార్టీ చీఫ్ అసద్ కు వచ్చే మెజార్టీలో తక్కువ వస్తుందే తప్పించి.. గెలుపు విషయంలో ఎలాంటి ఢోకా లేదంటున్నారు. ఆ మాటకు వస్తే మాధవీలత పుణ్యమా అని.. ఇంతకాలం ఆయనకు వ్యతిరేకంగా పని చేసిన ఎంబీటీ లాంటి పార్టీలు సైతం అసద్ కు మద్దతు ఇస్తున్నాయి.అంటే.. తెలంగాణలోని 17 సీట్లలో ఒకటి మజ్లిస్ కు వదిలేసి.. మిగిలిన 16 ఎంపీ స్థానాల గురించి చూస్తే.. వీటిలో ఎవరెన్ని సీట్లను సొంతం చేసుకుంటారన్నది ఇప్పుడు ఆసక్తికర చర్చగా మారింది. తమకు పది ప్లస్ సీట్లను ఇచ్చేయటం ద్వారా చాలానే మేలు జరుగుతుందని గులాబీ నేతలు చెబుతున్నా.. వాస్తవంలో ఆ వాదనకు ఎలాంటి లాజిక్ లేదనే మాట వినిపిస్తోంది. ఈ ఎన్నికల్లో మోదీ ఫ్యాక్టర్ బలంగా పని చేస్తుందన్న మాట వినిపిస్తోంది. అదే జరిగితే.. ఈసారి ఎన్నికల ఫలితాలు మొత్తం బీజేపీకి అనుకూలంగా మారతాయని చెప్పాలి.ఎన్నికల ఫలితాల్లో ఏ మాత్రం తేడా వచ్చి.. తొమ్మిది కంటే తక్కువ సీట్లు వస్తే ముఖ్యమంత్రి రేవంత్ కు అంతకు మించిన కష్టం.. నష్టం మరొకటి ఉండదు. తెలంగాణలో తనకు తిరుగులేదన్న వాదనను మాటలతో కాకుండా చేతలతో చెప్పాలంటే కాంగ్రెస్ కు కనీసం 9 సీట్లు ఖాయంగా రావాలి. ఒకవేళ పది దాటితే ఆయనకు తిరుగులేదని చెప్పాలి. కాకుంటే.. ఇప్పుడున్న పరిస్థితుల్లో పది స్థానాలు ఒక్క పార్టీకే దక్కటం అంత తేలికైన విషయం కాదు. ఒకవేళ ఏడు కంటే తక్కువ స్థానాలకు కాంగ్రెస్ పరిమితమైతే.. రేవంత్ కు కష్టాలు తప్పవనే చెప్పాలి.ఇప్పటికే ఉత్తర.. పడమరలుగా ఉండే సహచరుల్ని ఎప్పటికప్పుడు బుజ్జగించుకుంటూ ప్రభుత్వ రథాన్ని లాగుతున్న రేవంత్ కు ఎన్నికల ఫలితాలు తేడా వస్తే.. అగ్నిపరీక్షే



అవుతుంది. ఆయనపై కత్తి కట్టే వారిసంఖ్య అంతకంతకూ పెరుగుతుంది. కాకుంటే అధిష్ఠానం దగ్గర మంచి పేరు ఉండటం ఒక్కటే ఆయనకున్న స్పెషల్ అడ్వాంటేజ్ గా చెప్పాలి. ఇక.. గులాబీ బాస్ కేసీఆర్ విషయానికి వస్తే.. ఏ యాంగిల్ లో చూసినా ఆయనకు ఎదురుదెబ్బలే కనిపిస్తున్నాయే తప్పించి.. సానుకూలాంశం ఒక్కటంటే ఒక్కటి కూడా కనిపించట్లేదు.సార్వత్రిక ఎన్నికల వేళ.. ప్రతి నియోజకవర్గంలోనూ త్రిముఖ పోటీ నెలకొని ఉండటంతో అధికార కాంగ్రెస్.. బీజేపీ మధ్యనే నెలకొని ఉంది. కొన్ని చోట్ల మాత్రమే కాంగ్రెస్ – బీఆర్ఎస్ మధ్య పోటీ నడుస్తోంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో గులాబీ పార్టీకి సానుకూల వాతావరణం లేదన్న మాట అంతకంతకూ పెరుగుతోంది. మహా అయితే మూడు సీట్లకు మించి రావంటున్నారు. ఒకవేళ.. మూడు సీట్లను సాధించినా కూడా ఎలాంటి ప్రయోజనం లేదంటున్నారు. మహా అయితే ఉనికిని కాపాడుకోవటానికి కాస్తంత దన్నుగా నిలుస్తాయని చెప్పాలి. అంతకంటే తక్కువ సీట్లు వస్తే మాత్రం.. మహా ఇబ్బందులు ఖాయమంటున్నారు. మొత్తంగా సార్వత్రిక ఎన్నికల ఫలితాలు ముఖ్యమంత్రి రేవంత్ కు.. ప్రతిపక్ష నేత కేసీఆర్ లు ఇద్దరూ అగ్నిపరీక్షనే ఎదుర్కొంటున్నారని చెప్పక తప్పదు.

# రేవంత్ సర్కార్‌కు ఐదేళ్ల గ్యారెంటీ



హైదరాబాద్, తెలంగాణలో రేవంత్ సర్కార్ ఐదేళ్లు ఉంటుందని, ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే అన్నారు. రేవంత్ సర్కార్‌ను ఎవరూ టచ్ చేయలేరని అన్నారు. హైదరాబాద్ లోని తాజ్ కృష్ణ హోటల్ లో మీడియాతో మాట్లాడిన ఆయన.. రేవంత్ సర్కార్ ను టచ్ చేసే శక్తి ఎవ్వరికీ లేదని చెప్పారు. దేశంలో తాము ఓట్లకోసం రాజకీయం చెయ్యబోమన్నారు. అంబానీ,ఆదానీలతో మోదీ దోస్తానా అందరికీ తెలుసు.. వాళ్ల ఫ్లైట్లలో ఎవరెవరు తిరిగారో ప్రజలకు తెలుసని అన్నారు. పబ్లిక్ సెక్టార్ లోని ఆస్తులను ఆదానీ, అంబానీలకు మోదీ కట్టబెట్టారని ఆరోపించారు. దేశంలోని సగం జనాభా ఆస్తులు వాళ్ల దగ్గరే ఉన్నాయని తెలిపారు. అంబానీ,అదానీ రాహుల్ కు డబ్బులు ఇస్తుంటే ఈడీ, సీబీఐ ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. టెంపోల్లో డబ్బులు వస్తుంటే మీరేం ఏం చేస్తున్నారు.. దమ్ముంటే టెంపోలో డబ్బుపై విచారణకు ఆదేశించాలని ఖర్గే సవాల్ విసిరారు. తెలంగాణలో రైతుబంధు నిధులు రైతుల ఖాతాల్లో వేశామన్నారు. రాష్ట్రంలో ఐదు గ్యారంటీలు అమలు చేశామని చెప్పారు. మరో గ్యారంటీకి ఎన్నికల కోడ్ అడ్డంకిగా ఉందన్నారు. త్వరలోనే మరో గ్యారంటీ అమలు చేస్తామన్నారు. బీజేపీ హయాంలో రాష్ట్రానికి ఏం వచ్చాయి.. కాంగ్రెస్ హయాంలోనే తెలంగాణకు పెద్ద ప్రాజెక్టులు వచ్చాయని తెలిపారు. హైదరాబాద్ కు మోదీ ఒక్క పెద్ద ఇన్వెస్ట్ మెంట్ ను కూడా తీసుకురాలేకపోయారని ధ్వజమెత్తారు. పాకిస్తాన్ కంటే వంద రెట్లు భారత్ బలమైనదన్నారు మల్లికార్జున ఖర్గే. నేతల వ్యక్తిగత అభిప్రాయాలతో పార్టీలకు సంబంధం లేదన్నారు. హస్తం శాశ్వతం..కమలం వాడిపోతుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ కు బీజేపీ భయపడుతోందన్నారు. ఓటమి భయంతోనే రాజకీయాల్లో మతాన్ని లాగుతున్నారని విమర్శించారు. మంగళసూత్రాలు తీసుకోవడం అనేది దేశంలో ఎక్కడా జరగదన్నారు. బీజేపీ జనాన్నిభయపెట్టే కుట్ర చేస్తుంది.. ప్రజల దృష్టిని మరల్చేందుకు ప్రయత్నిస్తుంది. ప్రధాని స్థాయి వ్యక్తి ఇలా చేయడం దారుణమన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే గ్యారంటీలు అమలు చేస్తామని ఖర్గే చెప్పారు. మహాలక్ష్మీ స్కీం కింద ప్రతి మహిళకు ఖాతాలో ఏడాదికి లక్ష వేస్తాం. కేంద్రంలో ఖాళీగా ఉన్న 30 లక్షల ఉద్యోగాలు అమలు చేస్తాం. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తాం. ఉపాధి హామీ కూలి రూ.400 లకు పెంచుతాం. ఎవరికి ఏం కావాలో ఇస్తాం. సివిల్ సర్వీసు ఆఫీసుల్లో ఎస్సీ,ఎస్టీ,బీసీలు 27 శాతమే ఉన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం రిజర్వేషన్లు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చే ఇబ్బంది లేదని.. ఐదేళ్ల పాటు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంటుందని ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే అన్నారు. ఓడిపోయామనే బాధలోనే ప్రభుత్వం పడిపోతుందని కొందరు అంటున్నారని.. ఈ ఐదేళ్లు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని... అద్భుతమైన పాలన కొనసాగిస్తుందన్నారు. జనాభా లెక్కలను మోదీ బయట పెట్టడం లేదని.. అవి బయటపెడితే అన్ని విషయాలూ బయటకు వస్తాయన్నారు. ఈ ఐదేళ్లు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని... అద్భుతమైన పాలన కొనసాగిస్తుందన్నారు. జనాభా లెక్కలను మోదీ బయట పెట్టడం లేదని.. అవి బయటపెడితే అన్ని విషయాలూ బయటకు వస్తాయన్నారు. మోదీ హయాంలో అన్ని వర్గాలకు సమాన న్యాయం జరగడం లేదన్నారు. దేశాన్ని విడదీసేందుకు బీజేపీ ప్రయత్నం చేస్తోందన్నారు. మోదీ అబద్దాలపై అబద్దాలు చెబుతున్నాడన్నారు. తెలంగాణలో అకాల వర్షాల వల్ల జరిగిన పంట నష్టంపై ప్రభుత్వం వెంటనే స్పందించింది. మేం కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తున్నాం. బీజేపీ తన ఎన్నికల మేనిఫెస్టో గురించి మాట్లాడడం లేదు. కాంగ్రెస్ పార్టీని తిట్టడంపైనే బీజేపీ ఫోకస్ చేసింది. కాంగ్రెస్ పార్టీకి బీజేపీ భయపడుతోంది కాబట్టే తిడుతున్నారు. మటన్, మందిర్, మంగళ సూత్రం లాంటి అంశాలనే మోదీ మాట్లాడుతున్నారు. అదానీ, అంబానీలపై ఈడీ, ఐటీ సంస్థల రైడింగ్ ఎందుకు జరపడం లేదు? యువకులకు ఉద్యోగాలు తప్పకుండా కల్పిస్తామని మ్యానిఫెస్టోలో పెట్టాం. తప్పకుండా చేస్తాం. శాం పిట్రోడా ఇప్పుడు మా పార్టీలో లేడు. మోదీ ప్రధాని పదవిలో ఉంటూ ఎప్పుడూ హుందాగా మాట్లాడలేదు. దేశాన్ని ఎవరూ విడదీయలేరు. ఓట్ల కోసం కొందరు దేశాన్ని విడదీసే ప్రయత్నం చేస్తున్నారు' అని మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డితదితర మంత్రులు పాల్గొన్నారు.

# మళ్లీ విద్వేష వ్యాఖ్యలు...



హైదరాబాద్ :ఇప్పటి వరకూ జరిగిన మూడు విడతల పోలింగ్‌లో బిజెపికి ప్రతికూల ఫలితాలు ఖాయం కావడంతో ప్రధాని మోడీ విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నాలను తీవ్రతరం చేశారు. తెలంగాణలో భాగంగా నారాయణపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శుక్రవారం బిజెపి ఆధ్వర్యాన జరిగిన జనసభలో ముస్లింలపైనా, కాంగ్రెస్‌పైనా అక్కసు వెళ్లగక్కారు. కులాలు, మతాల పేరుతో కాంగ్రెస్ పార్టీ దేశాన్ని విడగొట్టి రాజకీయ లబ్ది పొందాలని చూస్తోందని వస్తువులు. వినాశకరమైన, మత రిజర్వేషన్లతో కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ తీసుకువచ్చిన సామాజిక హక్కులను కాలరాసే ప్రయత్నం చేసి మతం చెప్పారు. దేశ మూలవాసులైన హిందువులను వదిలి ముస్లిం మైనార్టీలపై ప్రేమ ఒలకబోస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. ముస్లింలకు రిజర్వేషన్ కొనసాగుతుందని కాంగ్రెస్ చెబుతోందని అక్కసు వెళ్లగక్కారు. జాతీయ మాజీ అధ్యక్షులు ఎన్నికల ముందు ప్రేమ దుకాణాలు ప్రారంభించి, ఆ తర్వాత మూసేస్తారని కాంగ్రెస్ పార్టీ. మైనార్టీలకు మేలు కలిగించేలా చేస్తున్న పార్టీలను ఓడించాలన్నారు. అమలుకు వీలుకాని వాగ్దానాలు ఇచ్చి తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ వంచిందని. రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటిసారి అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రజలకు ఒరగబెట్టింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీలో కాంగ్రెస్ పెద్దల ముందు తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టే విధంగా ఉన్నట్లు తెలుస్తోంది. మహబూబ్‌నగర్ జిల్లాలో కృష్ణ, తుంగభద్ర వంటి జీవనదులు ఈ ప్రాంత భూములకు నేటికీ సాగునీరు అందడం అందిస్తోంది. ఆరు గ్యారంటీలను అమలు చేసిన కాంగ్రెస్%ొ% రుణమాఫీ ఎందుకు చేయలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. పదేళ్లపాటు రాష్ట్రాన్ని పరిపాలించిన బిఆర్ఎస్ నేతలు భారీ ప్రాజెక్టుల పేరుతో జేబులు నింపుకున్నారని, ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ కూడా అదే పని చేస్తోందని, రాష్ట్రంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ చీకటి ఒప్పందం కుదుర్చుకున్నాయని. ఈ సభలో మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి డికె.అరుణ, నాగర్‌కర్నూల్ అభ్యర్థి డికె.అరుణ, నాగర్‌కర్నూల్ అభ్యర్థి ప్రసాద్, నాయకులు నాగురావు, నామాజీ, బ్రహ్మాచారి, ఎమ్మెల్సీ ఎవిఎన్‌రెడ్డి, డోకూర్ పవన్ కుమార్‌రెడ్డి కొనసాగుతున్నారు.

## వస్త్ర వ్యాపారి ఇంట్లో దాడులు...25కోట్ల నగదు స్వాధీనం

మంగళగిరి, పోలింగ్ దగ్గర పడుతున్న వేళ గుంటూరు జిల్లా మంగళగిరిలో ఐటీ శాఖ అధికారులు పెద్ద ఎత్తున దాడులు నిర్వహించారు. నగరానికి చెందిన ప్రముఖ వస్త్ర, వడ్డీ వ్యాపారి నివాసంలో ఆదాయపన్ను శాఖ అధికారులు సోదాలు చేపట్టారు. ఈ దాడిలో సుమారు రూ.25 కోట్ల నగదు, ఇతర విలువైన దస్త్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన నగదు అధికార పార్టీకి చెందిన వ్యక్తిదిగా అధికారులు గుర్తించారు.

# తవ్వడు బస్తాల మధ్య 7కోట్ల నగదు!

తూర్పుగోదావరి జిల్లాలో భారీగా నగదు పట్టుబడింది. నల్లజర్ల మండలం అనంతపల్లి వద్ద లారీ, టాటాఏస్ వాహనం ఢీకొన్నాయి. ఈ ఘటనలో తవుడు బస్తాలతో లోడ్‌తో వెళ్తున్న టాటాఏస్ వాహనం బోల్తాపడింది.ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటేప్రమాదానికి గురైన వాహనంలో భారీగా నగదును తరలించేందుకు ప్రయత్నం చేశారు.

ఈవిషయం ప్రమాదం జరగడంతో బయటకు వచ్చింది. తవుడు బస్తాల మధ్య 7అట్టపెట్టల్లో నగదు పెట్టి తరలిస్తున్న స్థానికులు గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారాన్ని చేరవేశారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకొని తనిఖీ నిర్వహించారు. సుమారు రూ. 7కోట్ల నగదు తరలిస్తున్నట్లు తెలిసింది. ఆ నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాహనం విజయవాడ నుంచి విశాఖ వైపు వెళ్తుండగా ఈ ఘటన చోటు



చేసుకుంది. బోల్తాపడిన టాటా ఏస్ వాహన డ్రైవర్‌కు గాయాలు కావడంతో అతడిని గోపాలపురం ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com